




గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మల్లికార్జున. చిత్రంలో సీపీ రవిశంకర్ అయ్యనార్, జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ ఉన్నారు

సంక్షేమం, అభివృద్ధీ...



ప్రసంగిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

రెండింటిలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం

- గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున

- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- అమ్మఒడి కింద రూ.256 కోట్లు జమ
- స్వయంశక్తి సంఘాలకు రుణ మాఫీ నిమిత్తం రూ.177.52 కోట్లు
- రూ.2,357 కోట్లతో 1.31 లక్షల ఇళ్ల నిర్మాణం
- బోట్లకు డీజిల్ సబ్సిడీ కింద రూ.3.06 కోట్లు
- నెలాఖరుకు తెన్నేటి పార్కు వద్ద ఫ్లోటింగ్ బ్రిడ్జి పూర్తి
- విమ్స్‌లో సిటీ డయాగ్నోసిస్ సెంటర్, ఆయుష్ ఆస్పత్రి, యోగా, నేచురోపతి కళాశాల
- స్మార్ట్ సిటీ కింద రూ.543 కోట్లతో 55 పనులు పూర్తి

విశాఖపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి):

ప్రభుత్వ సహకారంతో జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టామని, అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందజేశామని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో అన్ని వర్గాలకు స్థానం కల్పించామన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా జిల్లా సమగ్రాభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షించారు.

వైద్య రంగంలో సేవలకు పెద్దపీట వేస్తున్నామని, విమ్స్‌లో రూ.20 కోట్లతో సిటీ డయాగ్నోసిస్ సెంటర్, రీజనల్ డ్రగ్ స్టోర్, రూ.2.93 కోట్లతో డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణం పురోగతిలో ఉన్నాయన్నారు. అలాగే రూ.14.85 కోట్లతో ఆయుష్ ఆస్పత్రి, రూ.16.4 కోట్లతో యోగా, నేచురోపతి కళాశాల, శొంఠ్యాంలో రూ.6.7 కోట్లతో ఆయుర్వేద, ఫార్మశీ మందుల పరీక్షా కేంద్రం, రూ.23.75 కోట్లతో కేజీహెచ్‌లో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పనులు సాగుతున్నాయని వివరించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గత ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకూ 98,664 మందికి వివిధ రకాల శస్త్ర చికిత్సలకు రూ.216 కోట్లు వెచ్చించామన్నారు.

అమ్మఒడి కింద ప్రస్తుత విద్యా సంవత్సరంలో రెండు లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.256 కోట్లు జమ చేశామన్నారు. జిల్లాలో 1950 చిన్న, పెద్ద బోట్లకు డీజిల్ సబ్సిడీ కింద గడచిన పది నెలల్లో రూ.3.06 కోట్లు అందించామన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద 250 యూనిట్లు మంజూరుచేశామన్నారు. ఆర్కేబీచ్ సమీపంలో ... మిగతా 6వ పేజీలో



పోలీస్ పరేడ్ మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



ప్రథమ బహుమతి సాధించిన జీవీఎంసీ శకటం

ఆస్పత్రులకు బెదిరింపులు

జిల్లాలో ఐదింటిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు



- బకాయిలు చెల్లించడం లేదని రెండు రోజుల నుంచి సేవలు నిలిపివేసిన ఆస్పత్రులు
- ప్రభుత్వం ఆగ్రహం... అధికారుల ద్వారా హెచ్చరికలు
- వెనక్కి తగ్గేది లేదంటున్న ఆస్పత్రుల యాజమాన్యాలు..

విశాఖపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించలేదని రెండు రోజులుగా సేవలు నిలిపివేసిన నెట్‌వర్క్ ఆస్పత్రులను ప్రభుత్వం బెది రిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా రూ.1,000 కోట్లకుపైగా బకాయి పడిన ప్రభుత్వం..జిల్లాలోని 55 ఆస్పత్రులకు సుమారు రూ.80 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది. అయితే బిల్లులు చెల్లింపు, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాల్సిన ప్రభుత్వం బెదిరింపులకు దిగుతోంది. తక్షణమే సేవలు పునఃప్రారంభించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామంటూ అధికారుల ద్వారా ఆస్పత్రుల యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకువస్తోంది. అయినా, ఆస్పత్రుల యాజమాన్యాలు వెనక్కి తగ్గకపోవడంతో చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 ఆస్పత్రులను ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ నుంచి తప్పిస్తూ ఆదేశాలు జారీచేసింది. ఈ జాబితాలో జిల్లాకు చెందిన ఐదు ఆస్పత్రులు (కేర్, కిమ్స్ ఐకాన్, ఎల్‌జీ, బ్రిందాతో పాటు మరో ఆస్పత్రి) ఉన్నాయి. మరో ఐదు నుంచి పది ఆస్పత్రులను నెట్‌వర్క్ నుంచి తప్పించేందుకు ఆరోగ్యశ్రీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ తరహా చర్యలు తీసుకోవడం ద్వారా మిగిలిన ఆస్పత్రులపై ఒత్తిడి పెంచవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు బిల్లులు క్లియర్ చేసేంత వరకు సేవలు పునరుద్ధరించేది లేదంటూ ఆస్పత్రుల యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయి.

అత్యవసర సేవలకు ఓకే


ఆరోగ్యశ్రీ సేవలను బహిష్కరించిన నెట్‌వర్క్ ఆస్పత్రులు అత్యవసర ... మిగతా 6వ పేజీలో

తూతూమంత్రంగా కులగణన

ఇళ్లకు వెళ్లకుండానే సర్వే

ఫోన్‌లో వివరాల సేకరణ

- అదేమంటే సర్వర్ పనిచేయడంటూ బుకాయింపు
- పట్టించుకోని అధికారులు



విశాఖపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలో కులగణన తూతూమంత్రంగా సాగుతోంది. సచివాలయ సిబ్బందిలో ఒకరు, వలంటీర్ ఇంటింటికీ వెళ్లి సమగ్రంగా వివరాలను సేకరించి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. అయితే, ఇళ్లకు వెళ్లకుండానే ఈ ప్రక్రియను పూర్తి చేసేస్తున్నారు. అతికొద్దిచోట్ల మాత్రమే సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు. నగర పరిధిలో అయితే సర్వే సాగుతున్న విషయం కూడా చాలామందికి తెలియదు. అంటే, కుల గణన ఏ విధంగా సాగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. వలంటీర్లు తమ పరిధిలోని 50 ఇళ్ల వారికి ఫోన్ చేసి కుటుంబ సభ్యుల వివరాలను వారే ఎంటర్ చేసి అప్‌లోడ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు కూడా రోజువారీ ఎంత శాతం పూర్తయిందన్న వివరాలను తెలుసుకుంటున్నారే తప్ప..సర్వే ఏ విధంగా సాగుతుందని పట్టించుకోవడం లేదు.

కుల గణన చేయాల్సిందిలా..

కుల గణనకు సంబంధించిన వివరాలను గ్రామ/వార్డు వలంటీర్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. సచివాలయ సిబ్బందిలో ఒకరు, వలంటీర్ తప్పకుండా ఇళ్లకు వెళ్లి సమస్త సమాచారాన్ని క్షుణ్ణంగా అందులో అప్‌లోడ్ చేయాలి. యాప్ ఓపెన్ చేయగానే కుల గణన సర్వే ఆప్షన్ కనిపిస్తుంది. ఇందులో తనకు కేటాయించిన హౌస్ హోల్డ్ వివరాలు కనిపిస్తాయి. అందులో ఏ ఇంటిని సందర్శిస్తున్నారో దానిపై క్లిక్ చేయగానే ఆ ఇంటిలోని సభ్యుల పేర్లు కనిపిస్తాయి. ఇంటిలో ఎవరున్నారో సదరు వ్యక్తి పేరుపై క్లిక్ చేయగానే అథెంటికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అథెంటికేషన్ కోసం ఓటీపీ, ఫింగర్ ప్రింట్, ఐరిస్, ఫేస్ రికగ్నేషన్ ద్వారా లాగిన్ అవుతారు. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత కుల గణన ప్రక్రియ ప్రారంభమవుతుంది. అందులో ఉన్న వివరాలను నమోదుచేస్తారు. సదరు కుటుంబ సభ్యుడి వివరాలన్నీ నమోదు చేసిన తరువాత..కింద ఒక ఆప్షన్ కనిపిస్తుంది. పైన తెలిపిన వివరాలన్నీ నా కుటుంబానికి సంబంధించిన సమాచారం, నాకు తెలిసినంత వరకు నిజం అని ధ్రువీకరించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియతో తరువాత కుల గణన పూర్తవుతుంది.

ఏం చేస్తున్నారు?

గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగి/వలంటీర్ ఇళ్లకు వెళ్లకుండా...ఎక్కడో ఒకచోట కూర్చుని ఫోన్‌ల ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. వలంటీర్లు తన పరిధిలో ఇళ్ల యజమానులకు ముందురోజు లేదా ఐదారు గంటల ముందు...ఫోన్ చేస్తాం..కుటుంబ సభ్యుల వివరాలతో సిద్ధంగా ఉండండి అంటూ వాట్సాప్ మెసేజ్ చేస్తున్నారు. తరువాత ఫోన్ చేసి వివరాలు సేకరిస్తున్నారు. దీనికి సంబంధించి ఓటీపీ వస్తే చెప్పాలని సూచిస్తున్నారు. సర్వే అంటే ఇంటికి రావాలి కదా ప్రశ్నిస్తే...సర్వర్ పనిచేయడం లేదని పేర్కొంటున్నారు. అంతే తప్ప ఇళ్లకు వెళ్లడం లేదు.

జిల్లా అంతటా ఇదే పరిస్థితి..

నగరంతోపాటు జిల్లాలోని నాలుగు మండలాల్లో సర్వే ఇదే విధంగా కొనసాగుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ పంపిణీ చేసే భవనం, సచివాలయం వద్దే కులగణన సర్వే చేస్తున్నారని పలువురు చెబుతున్నారు. కాగా జిల్లాలో 7,15,260 ఇళ్లలో 21,47,507 మంది జనాభా ఉండగా గురువారం వరకు 4,32,084 (60.41 శాతం) ఇళ్లకు సంబంధించి 10,81,673 (50.37శాతం) మంది నుంచి వివరాలు సేకరించారు. కాగా సర్వే సిబ్బంది ఇంటింటికి వెళుతున్నారా? లేదా ఒకచోట కూర్చుని చేపడుతున్నారా? అనేది పర్యవేక్షించే అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి.

జీవీఎంసీ జడ్సీల బదిలీ

- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో మూడేళ్లకుపైబడి ఉన్న వారికి స్థానచలనం

విశాఖపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి):

గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లో పలువురు జోనల్ కమిషనర్లకు బదిలీ అయ్యింది. జిల్లాలో మూడేళ్లకుపైగా పనిచేస్తున్న అధికారులను బదిలీ చేయా లని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు పురపా లక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.

జీవీఎంసీలో డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్‌గా ఉన్న ఎల్.రామలక్ష్మిని బొబ్బిలి మునిసిపల్ కమిషనర్‌గా బదిలీ చేసి, అక్కడ కమిషనర్‌గా పని చేస్తున్న ఎస్.శ్రీనివాసరావును ఇక్కడ డిప్యూటీ కమిషన ర్‌గా నియమించారు. అలాగే భీమిలి (జోన్-1) జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రామును మండపేట మునిసిపల్ కమిషనర్‌గా, పెందుర్తి (జోన్-8) జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడును విజయనగరం కమిషనర్‌గా బదిలీ చేశారు. మల్లయ్యనాయుడు స్థానంలో విజయనగరం కార్పొరేషన్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న పీవీవీడీ ప్రసాదరావును నియమించారు. అలాగే జీవీఎంసీలో మరో డిప్యూటీ ప్రాజెక్టు అధికారిణి ఎ.చంద్రికను రాజమండ్రి పట్టణాభివృద్ధి సంస్థ కార్యదర్శిగా బదిలీ చేశారు. అనకాపల్లి (జోన్-7) జోనల్ కమిషనర్ ఎస్.వెంకటరమణను సాలూరు మునిసిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. రాజమండ్రి పట్టణాభివృద్ధి సంస్థలో పని చేస్తున్న జి.శైలజావల్లిని జీవీఎంసీ జోనల్ కమిషనర్‌గా నియమించారు. గాజువాక (జోన్-6) జోనల్ కమిషనర్ పి.సింహాచలాన్ని పార్వతీపురం మునిసిపల్ కమిషనర్‌గా బదిలీ చేసి, ఆయన స్థానంలో నెల్లూరు కార్పొరేషన్ కార్యదర్శి కె.హేమవతిని నియమించారు. పాతనగరం ఏరియా (జోన్-4) జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్‌ను ఏలేశ్వరం మునిసిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. పెద్దాపురం మునిసిపల్ కమిషనర్ జె.సురేంద్రను జీవీఎంసీ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా, అమరావతిలోని మెప్మా ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న కె.మేరీగోల్డ్ డైమండ్‌ను జోనల్ కమిషనర్‌గా నియమించారు. మధురవాడ (జోన్-2) జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మికి ప్రధాన కార్యాలయంలో ప్రాజెక్టు ఆఫీసర్‌గా పోస్టింగ్ ఇచ్చి, అక్కడ పనిచేసే బంటుమిల్లి సన్యాసినాయుడును ఆమె స్థానంలో నియమించారు. జీవీఎంసీలో ఉద్యానవన విభాగం అధికారిగా ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వర్తిస్తున్న కె.చక్రవర్తిని మాతృ సంస్థ వ్యవసాయ శాఖకు పంపగా, అమలాపురం కమిషనర్ వీఐపీ నాయుడుకు జీవీఎంసీలో జోనల్ కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు.

ప్రయాణికులకు తిప్పలే

నేడు సగం ఆర్టీసీ బస్సులు వైసీపీ సభకు...

- సంగివలసలో ఉత్తరాంధ్ర సమన్వయ సదస్సు

- ఒక్కో నియోజకవర్గం నుంచి పది వేల మందిని తరలించాలని నేతలకు అధిష్ఠానం టార్గెట్లు
- ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు విద్యా సంస్థల బస్సులు బలవంతంగా సేకరణ



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వైసీపీ శనివారం భీమిలి నియోజకవర్గంలోని సంగివలస నుంచి ఎన్నికల శంఖారావం పూరిస్తోంది. ఈ సందర్భంగా నిర్వహించే సభకు నియోజకవర్గానికి పది వేల మందిని తీసుకురావాలని ఎమ్మెల్యేలకు/సమన్వయ కర్తలకు అధిష్ఠానం టార్గెట్లు విధించింది. ఇందుకోసం భారీగా ఆర్టీసీ బస్సులు తీసుకుంటోంది. విశాఖపట్నం రీజియన్‌లో మధురవాడ, వాల్తేరు, విశాఖపట్నం, మద్దిలపాలెం, సింహాచలం, గాజువాక, స్టీల్ సిటీ డిపోలు ఉండగా మొత్తం 804 బస్సులు సిటీతో పాటు వివిధ రూట్లలో నడుస్తున్నాయి. వాటిలో 325 బస్సులను శనివారం సంగివలస సభ కోసం తీసుకున్నారు. అంటే సుమారు సగం బస్సులు శనివారం ప్రజలకు అందుబాటులో ఉండవు.

అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరు డిపోల నుంచి...

సంగివలస వైసీపీ బహిరంగ సభకు జనాలను తరలించడానికి అనకాపల్లి డిపో నుంచి 45 బస్సులను కేటాయించినట్టు అధికారులు పేర్కొన్నారు. డిపోలో మొత్తం 107 బస్సులు ఉండగా...వీటిలో 45 బస్సులను చోడవరం, పెందుర్తి నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాలకు పంపినట్టు తెలిసింది. అలాగే సభ కోసం నర్సీపట్నం డిపో నుంచి 60 బస్సులు కేటాయించారు. డిపోలో పీటీడీ బస్సులు 77, అద్దె బస్సులు 27..మొత్తం 104 బస్సులు ఉన్నాయి. పీటీడీకి చెందిన 77 బస్సుల్లో 60 బస్సులు సీఎం బహిరంగ సభకు ప్రజలను తరలించడానికి వివిధ నియోజకవర్గాలకు పంపుతున్నారు. విశాఖపట్నం, చింతపల్లి, చోడవరం రూట్లలో ... మిగతా 6వ పేజీలో

నేడు సీఎం జగన్ రాక



విశాఖపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శనివారం నగరానికి రానున్నారు. మధ్యాహ్నం 2.15 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి మూడు గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి 3.05 గంటలకు హెలీకాప్టర్‌లో భీమిలి నియోజకవర్గ పరిధిలోని తగరపువలస సమీపానున్న సంగివలస వెళతారు. 3.30 గంటల నుంచి ఐదు గంటల వరకూ పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయ సభలో పాల్గొంటారు. తిరిగి 5.10 గంటలకు హెలీకాప్టర్‌లో విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని, 5.35 గంటలకు విజయవాడ బయలుదేరి వెళతారు.

విహారయాత్రలో విషాదం

- లోయలోకి దూసుకుపోయిన ఇన్నోవా
- సుంకరమెట్ట-కటిక రోడ్డులో బ్రేకులు ఫెయిల్ కావడంతో ప్రమాదం
- నగరానికి చెందిన మహిళ మృతి, ముగ్గురికి గాయాలు
- అందరూ ఎస్ఆర్ షాపింగ్ మాల్ గోదాము ఉద్యోగులు

- వివరాలు మెయిన్ 3లో



మృతిచెందిన అన్నపూర్ణాదేవి(ఫైల్)



ప్రమాదానికి గురైన ఇన్నోవా

ఎక్సైజ్ శాఖలో బదిలీలు

జోన్‌లో 14 మంది ఇన్‌స్పెక్టర్లకు స్థానచలనం

విశాఖపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడేళ్లకు పైబడి ఒకే జిల్లాలో పని చేస్తున్న ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్లను శుక్రవారం బదిలీ చేశారు. విశాఖపట్నం జోన్ (ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు) పరిధిలో 14 మందికి బదిలీలు అయ్యాయి. విశాఖ డిపో-2 పరిధిలో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఐఎ బేగమ్‌ను విజయనగరం జిల్లా నెల్లిమర్ల డిపో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. అనకాపల్లి డిపోలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాసరావును శ్రీకాకుళం డిస్టిలరీ వింగ్‌కు బదిలీ చేశారు. డిపో-2 పరిధిలోని జెర్రిపోతులపాలెంలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న పి.మురళీధర్‌ను పార్వతీపురం మన్యం జిల్లాకు రిటైల్ మానిటరింగ్ అధికారిగా, అనకాపల్లి జిల్లాలో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎం.ఇందుమతిని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా, విశాఖపట్నం డిపో-1 పరిధిలోని వెల్లంకిలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్‌ను విజయనగరం ... మిగతా 6వ పేజీలో


కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జేసీ విశ్వనాథన్


సైనిక వందనం స్వీకరిస్తున్న వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా


పరేడ్‌ను తిలకిస్తున్న పోర్టు చైర్మన్ అంగముత్తు

త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

▸ కలెక్టర్ మల్లికార్జున
▸ ఘనంగా రిపబ్లిక్ డే

మహారాణిపేట, జనవరి 26: ఎంతో మంది త్యాగంనుంచి దేశానికి స్వాతంత్య్రం వచ్చిందని, వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కలెక్టర్ కలెక్టర్ ఏ మల్లికార్జున పిలుపునిచ్చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలను నిర్వహించారు. కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ జా తీయ జెండాను ఎగురవేశారు. అనంతర పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డీఆర్‌వో కె. మోహన్ కుమార్ పరిపాలనా అధికారి ఈశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..

టీడీపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకల నిర్వహించారు. శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగు రవేశారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, సౌత్ ఇన్‌చార్జి గండి బాబ్జీ, విజ య్‌బాబు, విలూరి చక్రవర్తి, ఈతలపాక సుజాత, బుడమూరు గోవింద్ తది తరులు పాల్గొన్నారు.సమాచార శాఖ పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సమాచార శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు వి మణిరామ్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. డీపీఆర్‌వో, సిబ్బంది, సెట్విజ్ కార్యాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు. జడ్పీ కార్యాలయంలో చైర్‌పర్సన్ జే సుభ ద్ర జెండా ఆవిష్కరించారు. జెడ్పీ సీఈవో పోలినాయుడ పాల్గొన్నారు. భారతీయ మత్స్య పరిశోధనా సంస్థ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా ని ర్వ హించారు. ఎఫ్ఎస్ఐ కార్యాలయంలో అధికారి డీ బామిరెడ్డి పతాకాన్ని ఎగురవేశారు. వన్‌టౌన్‌లోని ఈద్గా ప్రాంతంలో దారుల్ హిక్మ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అక్కయ్యపాలెం: ముస్లిం తాటిచెట్లపాలెంలోని ఉర్దూ పాఠశాలలో కార్పొరేటర్, జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్ బానాల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హెచ్ఎం శాంతికుమారి, నాయకులు హబీబ్, గోపి, పోలిరాజు, తిరుపతి, ప్రసాద్, వెంకట్, గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. లక్ష్మీనారాయణపురంలో నేషనల్ పోర్టు ట్రస్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా హెచ్ఎం బి.లక్ష్మీనరస జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ మేరకు ఎన్‌సీసీ అధికారి ఎంఎస్‌వీ విశ్వనాథం, ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాసరావు, ఎ.సునందర్, మాణిక్యం, కిశోర్, లలిత, పాల్గొన్నారు.ముస్లిం తాటిచెట్లపాలెంలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ కమల్‌జిత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


వన్‌టౌన్‌లో గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న ముస్లింలు


సమాచార పౌరసంబంధాల కార్యాలయంలో వేడుకలు


సీతమ్మధార సమీపాన భారతమాత విగ్రహం వద్ద ..


జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా


బెలూన్లను ఎగురవేస్తున్న ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్

400 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన


బీచ్‌లో జాతీయ పతాకంతో బీజేపీ నాయకులు

విశాఖపట్నం: బీజేపీ నాయకులు ఆర్‌కే బీచ్‌లో400 మీటర్ల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. సాయంత్రం ఏర్పాటు చేసి సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కోస్టుగార్డు సిబ్బంది హెలికాప్టర్లతో విన్యాసాలు చేశారు.

భరతమాతకు వందనం

సీతమ్మధార: సీతమ్మధారకు వెళ్లే కూడలిలోని భారతమాత విగ్రహం వద్ద రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విగ్రహ వ్యవస్థాపకులు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, భారత మాత పరస చైర్మన్ ప్రొఫెసర్ కందర్ప విశ్వనాథ్ విచ్చేసి విగ్రహానికి పూలమాల వేసి వందనలు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జండాను ఎగురవేశారు. డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జీ.మధుకుమార్ జాతీయ జెండాను ఎగురువేశారు. ద్వారకానగర్‌లోని రవీం ద్రభారతి పాఠశాల విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. డాక్టర్ విశ్వతేజ, పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పలత, జోనల్ ఇన్‌చార్జి ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు. ద్వారకాగనగర్‌లోని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌లో సంస్థ వ్యవస్థాపకులు, ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్స్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 225 మంది ఉద్యోగులు, విద్యార్థులు రక్తదానం చేశారు. సీతమ్మధార జనసేన పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. వైసీపీ కార్యాలయంలో సమన్వయకర్త కేకే రాజు జాతీయ జెండాను ఎగురవేశారు.

జ్ఞానాపురం: జీవీఎంసీ జ్ఞానాపురం జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. సెయింట్‌జోసెఫ్ మహిళాకళాశాల, జూబ్లీ ఇం గ్లీష్ మీడియం స్కూల్, సెయింట్‌పీటర్స్ పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. సీపీఐ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణ పతాకాన్ని ఎగురవేశారు. ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో భాగంగా నిర్వహించి పరేడ్‌లోసెయింట్‌జోసెఫ్ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థిని కె. కేదశ్రీ పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.


తాటిచెట్లపాలెంలోని కేంద్రీయ విద్యాలయంలో సాంస్కృతిక ప్రదర్శనలు

విశాఖపట్నం: విశాఖపట్నం పోర్టు 2027 నాటికి 100 మిలియన్ టన్నుల కార్గోను హ్యాండ్లింగ్ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నదని చైర్మన్ ఎం.అంగముత్తు ప్రకటించారు. రిపబ్లిక్ డే సందర్భంగా అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. 2023 - 24 లో 80 మిలియన్ టన్నుల సరకు రవాణా చేస్తామన్నారు. రైల్వే, భారత జాతీయ రహదారుల సంస్థలతో కలిసి రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్, సీఐఎస్ఎఫ్ కమాండెంట్, చీఫ్ విజిలెన్స్ అధికారి, కార్యదర్శి పాల్గొన్నారు.

తూర్పు నౌకాదళంలో ...

తూర్పు నౌకాదళంలోని ఐఎన్ఎస్ సర్కార్స్‌లో రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయిజ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా పరేడ్‌ను సమీక్షించారు. ఇందులో యుద్ధనౌకలు, సబ్‌మెరైన్లు, వివిధ విభాగాల నుంచి 600 మంది పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన వారిని అభినందించారు. వచ్చే నెలలో మిలాన్ -24కు 50 దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని, 20కి పైగా నౌకలు, యుద్ధ విమానాలు పాల్గొంటాయన్నారు.

ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయంలో

మద్రిపాలెంలోని ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయంలో అధికారిణి విశ్వంజలి గైక్వాడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ పక్వాడ్ నిర్వహించారు.

రూ.3,004 కోట్లతో నిరంతర విద్యుత్: సీఎండీ

ఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కోసం రూ.3,004 కోట్లతో పనులు చేపడుతున్నామని సీఎండీ పృథ్వీతేజ్ అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా కార్పొరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యుత్ పంపిణీ నష్టాలు తగ్గించి, దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. 2,924 ఆదిమజాతి గిరిజన గ్రామాల్లో 18,620 ఇళ్లకు ఫిబ్రవరి చివరికి ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తామన్నారు. డైరెక్టర్లు రమేశ్‌ప్రసాద్, డి.చంద్రం, సూర్యప్రతాప్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పీటీడీలో...

ద్వారకాబస్‌స్టేషన్: ప్రజారవాణాశాఖ(పీటీడీ) విశాఖరీజియన్ ద్వారకాకాంప్లెక్సులో రీజనల్ మేనేజర్ అంధవరపు అప్పలరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్టేషన్ మేనేజర్ అమర సింహుడు, తదితరులు పాల్గొన్నారు. విశాఖ రేంజ్ పోలీస్ కార్యాలయంలో ఐజీ ఎస్.హరికృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

పూర్ణామార్కెట్: 35వ వార్డులో జీవీఎంసీ పాఠశాలలో కార్పొరేటర్ విల్లూరి భాస్కరావు పాల్గొని జెండా ఎగురవేశారు. ఎంవీడీఎం పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ ఫెరల్‌సిటీ, గీతం బ్లడ్‌బ్యాంక్ సంయుక్తగా రక్తదానశిబిరం నిర్వహించారు. డాక్టర్ కుప్పలి సురేష్ బాబు, రోటరీ క్లబ్ విశాఖ ప్రెసిడెంట్ రతన్‌కిషోర్ చౌహాన్, శ్రీనివాస్‌జైన్, రాజు అశోక్, భాను, గ్లోరీపాల్గొన్నారు. టౌన్ హాల్ వద్ద విశాఖపట్నం క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

మురళీనగర్: మాధవధారలోని విశాఖ రవాణా శాఖ కార్యాలయంలో డీటీసీ జి.సి.రా జారత్నం జెండా ఆవిష్కరణ చేపట్టారు. మురళీనగర్ వాకర్స్ క్లబ్‌లో అధ్యక్షులు పల్లా.చంద్రమౌళి అధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్స్ పార్కులో కమిటీ అధ్యక్షులు ననపల.వరప్రసాద్ అధ్యక్షతన జెండావందనం చేశారు.

కంచరపాలెం: జ్యోతి నగర్, కప్పరాడ, సుభాష్ నగర్, కంచరపాలెం పాఠశాలల్లో మండల విద్యాశాఖాధికారులు ఎ. సోమేశ్వరరావు, బి.దివాకర్ పాల్గొని జండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాత ఐటీఐలో ఆర్డీడీ ఆర్.వి.రమణ పాల్గొని జండా ఆవిష్కరించారు. కెమికల్ కళాశాలలో ప్రిన్సిపాల్,డా.కె.వి.రమణ, ఆర్పీపేట ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం ఆర్.శ్రీనివాసరావు,స్థానిక కార్పొరేటర్.ఎస్.రాజశేఖర్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. స్వా తంత్ర్యం సాధనలో కృషి చేసిన నాయకులను గుర్తు చేసుకున్నారు.

ప్రగతి పథంలో వాల్తేరు డివిజన్: డీఆర్‌ఎం

విశాఖపట్నం: వాల్తేరు డివిజన్ ప్రగతి పథంలో పయనిస్తూ సరకు రవాణాలో భారతీయ రైల్వేలోని తొలి ఐదు డివిజన్లలో ఒకటిగా నిలుస్తోందని డీఆర్‌ఎం సౌరబ్‌ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం రైల్వే గ్రౌండ్‌లో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. రైల్వే పోలీసులనుంచి వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూగత డిసెంబరు నాటికి 54.42 మిలియన్ టన్నుల సరకు రవాణా చేసి గత ఏడాదితో పోల్చితే ఇప్పటికే తొమ్మిది శాతం పురోగతి సాధించామన్నారు. అధికారులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.


గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఆర్‌ఎం

స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం

▸ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 26: విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎంతో మంది ప్రాణా త్యాగాలతో, ఆకాంక్షలతో ఏర్పా టైన మణిహారమని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ఉక్కుహౌస్‌లో శుక్రవారం పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తాను రాజీనామా చేశానని, స్పీకర్ ఫార్మేట్‌లో అందించి, ఆమోదించాలని పలుమార్లు కోరినప్పటికీ స్పందించని స్పీకర్ ఇప్పుడు ఆమో దించారన్నారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని ఆరోపించారు. రానున్నది టీడీపీ-జనసేన ప్రభుత్వమని, మేనిఫెస్టోలో స్టీల్‌ప్లాంట్ అంశాన్ని చేరుస్తామన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని, దీంతో స్టీల్‌ప్లాంట్, కార్మికవర్గం, నిర్వాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఉక్కు పరిరక్షణకు ప్రాణ త్యాగాలకైనా సిద్ధమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. స్టీల్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి విల్లా రామ్మోహన్‌కుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరాం, నీరుకొండ రామచంద్రరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

వైసీపీ ఓటమి ఖాయం: గండి బాబ్జీ

మహారాణిపేట, జనవరి 26: వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ సౌత్ ఇన్‌చార్జి గండిబాబ్జి అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నవరత్నాలు అంటూ సీఎం జగన్ నవమోసాలు చేస్తున్నారన్నారు. బెస్ట్ ముఖ్యమంత్రి అనిపించుకుంటానని చెప్పిన ఆయన 2024 వచ్చే సరికి మళ్లీ గెలుస్తానో లేదో అపనమ్మకంతో ఉన్నారని తెలిపారు. జగన్ బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తీ వ్ర అన్యాయం చేశారన్నారు. ప్రాథమిక పాఠశాలల విలీనంపేరిట పేద విద్యార్థులను విద్యకు దూరం చేశారన్నారు.


గండి బాబ్జీ

ఎగ్ కార్ట్‌ల ప్రారంభం

దొండపర్తి, జనవరి 26: నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ (నెక్) వ్యవస్థాపకుడు డాక్టర్ బీవీ రావు 28వ వర్థంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. దీనిలో భాగంగానే ఆనందపురం మండలం గండిగుండంలో, దేవరాపల్లి మండలం రైవాడ గ్రామంలో ఎగ్ కార్ట్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్ జోనల్ చైర్మన్ టీయూ భాస్కర్, వైస్ చైర్మన్ ఎన్‌వీ రామకృష్ణారెడ్డి, సభ్యులు జీఆర్కే చౌదరి, జి. అప్పారావు, జోనల్ కోశాధికారి వై.శ్రీనివాసరావు, వర్మ, ఎం.శివ రామకృష్ణ, ఎంవీ అరవింద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



ఎగ్ కార్ట్ ప్రారంభిస్తున్న అతిథులు

‘ ఉక్కుతోపాటు రాష్ట్ర ప్రయోజనాలూ తాకట్టు’

▸ తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

డాబాగార్డెన్స్, జనవరి 26: విశాఖ ఉక్కుతో పాటు రాష్ట్ర ప్రయోజనాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాకట్టుపెట్టారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విమర్శించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రజలు అమరావతిని ఏకైక రాజధానిగా కోరుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే విశాఖ నుంచి పోటీ చేయాలన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏంచేశారో సమాధానంచెప్పాలన్నారు. ఏ ముఖం పెట్టుకొని భీమిలిలో ఉత్తరాంధ్ర బహిరంగ సభకుసిద్ధమవుతున్నారో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో బి.దొరబాబు, డా.పవూర్‌నికుంజ్, బి.రమాదేవి, జి.హేమలత పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్ట్ స్టేషన్ సీఐగా చక్రధరరావు బాధ్యత స్వీకరణ

మద్రిపాలెం: ఎయిర్‌పోర్ట్ పోలీసుస్టేషన్ సీఐగా వి.చక్రధరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ సిటీ తూర్పు నేర పరిశోధన విభాగం నుంచి ఇక్కడికి వచ్చారు. బా ధ్యతలు స్వీకరించిన ఆయనకు ప్రస్తుత సీఐ టీఎండీ ప్రసాద్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.


చక్రధర్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న సిబ్బంది

‘మోదీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం’

సిరిపురం, జనవరి 26: రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి, దానికి మద్దతు ఇస్తున్న వారిని ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని పరిరక్షించుకోగలమని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు పేర్కొన్నారు. శుక్రవారం రిపబ్లిక్‌డే సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ఫిబ్రవరి 16న పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్, ఐఎఫ్‌టీయూకార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, పీఓడబ్ల్యూ కార్యదర్శి ఎం.లక్ష్మి, ఎం.జగ్గునాయుడు పాల్గొన్నారు.

‘రెల్లి సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి’

మహారాణిపేట: రానున్న ఎన్నికల్లో రెల్లి సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని మాజీ ఐఆర్ఎస్ అధికారి, రెల్లి కుల సంక్షేమం రాష్ట్ర ప్రధాన సలహాదారుడు వడ్డాది అప్పలరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం రెల్లివీధిలోసంఘం నాయకులతో కలసి ఆ యన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రెల్లికులస్తులు సుమారు 11 లక్షల మంది ఉన్నా, ఒక్క సీటూ కేటాయించకపోవడం అన్యాయమన్నారు. నేతలు సింగంపల్లి కళ్యాణ ముని, కస్తూరి వెంకటరావు ఎస్ మల్లీశ్వరరావు, సత్యనారాయణ ఉన్నారు.

మహిళ ఆత్మహత్య

కూర్మన్నపాలెం, జనవరి 26: మహిళ ఆత్మహత్య చేసుకున్నారు. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలివి.. జీవీఎంసీ 86వ వార్డు ఉడాఫేజ్-1లో ఎం.లలిత (60), భర్త కృష్ణంరాజు నివాసముంటున్నారు. కొన్నేళ్లుగా మానసిక వ్యాధితో బాధపడుతున్న ఆమె శుక్రవారం ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్ఐ రాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


లలిత మృతదేహం

‘విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి’

డాబాగార్డెన్స్, జనవరి 26: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డాక్టర్ అస్లాం ఆరిఫ్, చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ ఎంఆర్ఎల్ రాధ అన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్ సూర్యాబాగ్ పోలీస్ క్వార్టర్స్ పాప హోమ్ ప్రాంగణంలో పాపహోమ్ 24వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎ. సుమిత శంకర్ పాపహోమ్ సేవలను ప్రశంసించారు. పాపహోమ్ అధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు, కోశాధికారి ఆర్‌సీ జైన్, ఉపాధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, ఎం.వి.రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

గ్రూప్-2 స్టడీ మెటీరియల్ పంపిణీ

డాబాగార్డెన్స్: గ్రూప్ 2 స్టడీ మెటీరియల్‌ను గిరిజన యువతకు ఆదివాసీ గిరిజన సంఘం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు కిముడు చిన్నంనాయుడు అధ్యక్షత నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ హాజరయ్యారు. సైకాలజిస్టు డా.క్రాంతికార్ వ్యక్తిత్వ వికాసంపై ప్రసంగించారు.

భారత సమాజ పార్టీలో యువతకు ప్రాధాన్యం

సీతంపేట, జనవరి 26: దేశ అభివృద్ధికావాలంటే యువత రాజకీయాల్లో రావాలని భారత సమాజ పార్టీ పార్టీ జాతీయ అధ్యక్షుడు చింతాడ సూర్య పేర్కొన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పార్టీ మెనిఫేస్టోను విడుదల చేశారు. నాయకులు చెంగల చిన్నారావు, బేతాళ రాజరావు, రమణమ్మ, గౌరినాయుడు, రమేష్, పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధీ...

... 5వ పేజీ తరువాయి

సముద్రంలో చేపల పెంపకానికి పది కేజ్ కల్చర్ యూనిట్లు ఏర్పాటుచేశామన్నారు. గడచిన తొమ్మిది నెలల్లో 1,66,829 మంది సామాజిక పింఛనుదారులకు రూ.413 కోట్లు పంపిణీ చేశామన్నారు. బ్యాంకు లింకేజ్ ద్వారా ఇప్పటివరకు 12,406 స్వయంశక్తి సంఘాలకు రూ.967 కోట్లు రుణ సదుపాయం కల్పించామన్నారు. ‘ఆసరా’ పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రుణమాఫీ కింద రూ.177.52 కోట్లను 2,52,214 మంది మహిళల ఖాతాల్లో జమ చేశామన్నారు. కళ్యాణమస్తు కింద 1,319 మంది లబ్ధిదారులకు రూ.8.16 కోట్లు మంజూరుచేశామని, జగనన్న దీవెన కింద 4,486 మంది ఎస్సీ విద్యార్థులకు రూ.11.75 కోట్లు, 39,226 మంది బీసీ విద్యార్థులకు రూ.112 కోట్లు, 1641 మంది మైనారిటీ విద్యార్థులకు రూ.5.7 కోట్లు మంజూరుచేశామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు, భవనాల శాఖల ద్వారా రోడ్లు, భవన నిర్మాణాలు, తాగునీటి సరఫరాకు సుమారు రూ.140 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు.

నగరం, గ్రామీణ ప్రాంతంలో 197 లేఅవుట్‌లలో పేదల కోసం రూ.2,357 కోట్లతో 1.31 లక్షల ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. నగరంలో ఇప్పటివరకు రూ.482 కోట్ల వ్యయంతో 80,530 ఇళ్లకు భూగర్భ విద్యుత్ కనెక్షన్ ఇచ్చామన్నారు. జిల్లాలో రూ.42,684 కోట్ల పెట్టుబడితో ఏర్పాటుచేసిన మూడు భారీ పరిశ్రమలు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిశ్రమల్లో 60 వేల మందికి ఉపాధి లభించనున్నదన్నారు. ఎండాడలో 2.33 ఎకరాల్లో ఫైవ్‌స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదించామన్నారు. నగరంలో రోడ్డు ప్రమాదాలు 34 శాతం తగ్గాయన్నారు. ఈ విషయంలో పది లక్షల జనాభా దాటిన నగరాల్లో విశాఖపట్నం రెండో స్థానంలో నిలిచిందన్నారు. నగరానికి వచ్చే పర్యాటకులను ఆకర్షించడానికి తెన్నేటి పార్కు వద్ద రూ.కోటితో ఫ్లోటింగ్ బ్రిడ్జి పనులు ప్రారంభించామని, నెలాఖరు నాటికి అందుబాటులోకి రానున్నదన్నారు. ఎంజీఎం మైదానంలో రూ.250 కోట్లతో ఫైవ్‌స్టార్ హోటల్, బీచ్ సంబంధ క్రీడలు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు ఆహ్వానించామన్నారు. కైలాసగిరిపై రూ.ఐదు కోట్లతో జిప్‌లైనర్, స్కై సైక్లింగ్, గ్లాస్ స్కై వాక్ బ్రిడ్జి, సాహస క్రీడలు ఏర్పాటు చేస్తామన్నారు. వీఎంఆర్‌డీఏ పరిధిలో మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణాలకు రూ.97 కోట్లు కేటాయించామన్నారు నగర పాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దేశంలో నాలుగో స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. నగరంలో రోజువారీ సేకరించిన చెత్త నుంచి 15 మెగావాట్ల విద్యుత్ తయారీ కేంద్రం అందుబాటులోకి వచ్చిందన్నారు. స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.1,000 కోట్లతో 61 పనులు ప్రతిపాదించగా ఇప్పటివరకు రూ.543 కోట్లతో 55 పనులు పూర్తిచేశామన్నారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యనార్, జేసీ కేఎస్ విశ్వనాథన్, డీఆర్వో మోహన్‌కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆస్పత్రులకు బెదిరింపులు

... 5వ పేజీ తరువాయి

పరిస్థితుల్లో వచ్చే రోగులకు మాత్రం వైద్యం అందిస్తామని చెబుతున్నాయి. ప్రభుత్వం స్పందించకపోతే అత్యవసర వైద్య సేవలను కూడా నిలిపివేయాలని భావిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసినప్పటికీ.. కొనసాగుతున్నాయంటూ ప్రభుత్వం మాత్రం అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేయిస్తుండడం గమనార్హం. దీనివల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆస్పత్రుల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. జిల్లాలోని ఆరోగ్యశ్రీ అధికారులు కూడా యథావిధిగా సేవలు అందుతున్నట్టు చెబుతుం డడం గమనార్హం.

ప్రయాణికులకు తిప్పలే

... 5వ పేజీ తరువాయి

నడిచే బస్సులన్నింటినీ సీఎం సభకు మళ్లిస్తున్నారు. అదేవిధంగా పాడేరు పీటీడీ డిపోలో 45 బస్సులు వుండగా, వీటిలో 22 బస్సులను సీఎం సభకు కేటాయించామని డీపీటీవో వి.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం సభకు జనాలను తరలించేందుకు ప్రతి మండలానికి రెండు బస్సులు పంపుతున్నట్టు చెప్పారు. అందువల్ల శనివారం పలు రూట్లలో బస్సు సర్వీసులను రద్దు చేశామన్నారు.

ప్రైవేటు బస్సులు కూడా...: సంగివలస సభకు జనాన్ని తరలించేందుకు వైసీపీ నాయకులు ప్రైవేటు విద్యా సంస్థల బస్సులను కూడా బలవంతంగా తీసుకున్నారు. తాము బస్సులు తీసుకున్నామని చెప్పి..విద్యా సంస్థలకు సెలవు ఇచ్చేసి, పార్టీకి చెడ్డపేరు తెస్తే ఊరుకోబోమని ఆయా యాజమాన్యాలను హెచ్చరించారు. బస్సులు లేకపోయినా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలని, సెలవు మాత్రం ఇవ్వకూడదని స్పష్టంచేశాయి.

నాడు టీడీపీకి మొండిచేయి: గత నెలలో తెలుగుదేశం పార్టీ భోగాపురం మండలం పోలిపల్లిలో ‘యువగళం..నవశకం’ పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించింది. దీనికి రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చారు. ఈ సభ కోసం బస్సులు కావాలని ఆర్టీసీ ఎండీకి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు లేఖ రాస్తే, ముందు అంగీకరించి, ఆ తరువాత ఇవ్వలేమని చేతులెత్తేశారు. ప్రైవేటు సంస్థల నుంచి సమీకరించుకోవాలని ప్రయత్నిస్తే..ఆయా సంస్థల యాజమాన్యాలను బెదిరించారు. బస్సులు ఇస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. దాంతో టీడీపీ శ్రేణులు సొంత వాహనాలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలపై సభకు వెళ్లారు. సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనే ఆర్టీసీ బస్సులు ఇవ్వలేదని నాడు అధికారులు చెప్పుకొచ్చారు. ఇప్పుడు సగం బస్సులను వైసీపీ సభ కోసం ఇవ్వడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలగవా?..అని టీడీపీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.

ఎక్సైజ్ శాఖలో బదిలీలు

... 5వ పేజీ తరువాయి

జిల్లా నెల్లిమర్ల ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా, నెల్లిమర్ల రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావును విశాఖపట్నం-2 డిపో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా, పార్వతీపురం మన్యం జిల్లా ఆఫీస్‌లో పనిచేస్తున్న సీహెచ్ చక్రవర్తిని విశాఖపట్నం రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా, శ్రీకాకుళంలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కె.సూర్యకుమారిని అనకాపల్లి రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్ పనిచేస్తున్న ఎస్‌వీ రమణమూర్తిని విశాఖపట్నం డిస్టిలరీ వింగ్‌కు, విజిలెన్స్ వింగ్‌లో పనిచేస్తున్న కేవైఎస్‌బీఆర్ కుమార్‌ను విశాఖపట్నం, విజయనగరం డిస్టిలరీ వింగ్‌కు, సంకిలి షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పిన్నింటి శ్రీనివాసరావును విశాఖపట్నం-1 డిపో పరిధిలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. కోటపాడులోని పీఎంకే డిస్టిలరీస్‌లో పనిచేస్తున్న డి.శేషుకుమారిని అనకాపల్లి డిపోకు, ఇచ్ఛాపురం సమీపాన పురుషోత్తపురం చెక్ పోస్టులో పనిచేస్తున్న కె.లక్ష్మిని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల డిపోకు, చిత్తూరు జిల్లా ఎంవీ డిస్టిలరీస్‌లో పనిచేస్తున్న కె.సునీతను శ్రీకాకుళం, విజయనగరం జిల్లా డిస్టిలరీ వింగ్‌కు బదిలీ చేశారు.

కోయంబత్తూరు, చెన్నైకు ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, జనవరి 26: ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని న్యూ జలపాయ్‌గురి నుంచి కోయంబత్తూర్‌కు, షాలిమార్ నుంచి చెన్నై సెంట్రల్‌కు ఒకవైపు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. 05795 నంబరు గల రైలు ఈనెల 29న (సోమవారం) రాత్రి 9.15 గంటలకు న్యూజలపాయ్‌గురిలో బయలుదేరి మర్నాడు రాత్రి 11.10 గంటలకు విశాఖ చేరి తిరిగి 11.35 గంటలకు ప్రారంభమై, మర్నాడు (బుధవారం) రాత్రి 8.30 గంటలకు కొయంబత్తూర్ చేరుతుంది.

షాలిమార్-చెన్నై సెంట్రల్..: 02841 నంబరు గల రైలు ఈనెల 29న (సోమవారం) మధ్యాహ్నం 2.35 గంటలకు షాలిమార్‌లో బయలుదేరి మర్నాడు తెల్లవారుజాము 3.50 గంటలకు విశాఖ చేరుతుంతుది. ఇక్కడ నుంచి 4.10 గంటలకు బయలుదేరి అదేరోజు (మంగళవారం) సాయంత్రం 5.00కు చెన్నై సెంట్రల్ చేరుతుంది.

రైతులు, జవానులపై ఆడియో సాంగ్స్ విడుదల

డాబాగార్డెన్స్, జనవరి 26: రైతులు, సైనికుల గొప్పతనంపై రూపొందించిన పాటల ఆడియోను యూవీఆర్ ఆర్ట్స్ అధినేత రామ్‌నాథ్‌శాస్త్రి, రచయిత జైసింహ ఆధ్వర్యంలో రచయిత చిన్ననాటి మిత్రులు బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ టి.సింహాచలం, నరేంద్ర చేతులమీదుగా శుక్రవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత జైసింహ మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు 13 పాటలు రాసినట్టు చెప్పారు. ప్రతాప్ అండ్ శ్యామ్, రాజానంద్ మ్యూజిక్ అందివ్వగా, పడాల సురేష్, కల్యాణ్‌మోహన్ ఈపాటలను పాడారని చెప్పారు. ఈవీఆర్ ఆర్ట్స్ అధినేత ఈవీ రామ్‌నాథ్‌శాస్త్రి, జీఆర్‌కే అధినేత డి.ఈశ్వరరావు, గాయకులు, సినీప్రియులు పాల్గొన్నారు.

‘ డాక్టర్ కూటికుప్పలకు’ గవర్నర్ అభినందన

కంచరపాలెం: గణతంత్రదినోత్సవం సందర్భంగా విజయవాడలో ఎట్ హోం ఫంక్షన్ వద్ద నిర్వహించిన వేడుకలకు నగరానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.కూటికుప్పల సూర్యారావు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ డి.అబ్దుల్ నజీర్‌ను డా.కూటికుప్పల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆయనను అభినందించారు.

హీరోయిన్ లావణ్య త్రిపాఠి రాక రేపు

సీతంపేట, జనవరి 26: జాతీయ పరిశుభ్రతా దినోత్సవాల్లో భాగంగా ఈ నెల 28న నిర్వహిస్తున్న బీచ్ క్లీనింగ్‌లో సినీ హీరోయిన్ లావణ్య త్రిపాఠి హాజరవుతున్నట్టు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వైఎంసీఏ బీచ్ వద్ద స్థానికులతో కలిసి బీచ్‌ను పరిశుభ్రం చేయనున్నట్టు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పెందుర్తి, జనవరి 26: సుజాతనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులుచేపడతున్నందున శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. రవీంద్ర భారతి స్కూల్, రత్నగిరినగర్, వైఎస్సార్ పార్క్, 80 ఫీట్ రోడ్డు, ఎస్ఏడీ లే అవుట్, గొల్లవిల్లిపాలెం ప్రాంతాల్లో సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

అంబేడ్కర్ అందరివాడు


అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం

కూర్మన్నపాలెం, జనవరి 26: రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేడ్కర్ అందరి వాడని దళిత సంఘాల కార్యదర్శి గాలి ఆనంద్ అన్నారు. జీవీఎంసీ 86వ వార్డు ఉడాఫేజ్-1లో గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని అంబేడ్కర్ కూడలి వద్ద ఉన్న విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సంఘ సభ్యులు రాజు, రవి దాస్, నవీన్,రోహిత్, శ్యామ్ పాల్గొన్నారు.

'సమ్మె విరమణ మోసమే'

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 26: ఎలాంటి హామీ లేకుండా సమ్మె విరమించడం కార్మికులను మోసగించడమేనని నాన్-జేసీఎం కార్మిక సంఘ నాయకులు ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ నెల 29, 30తేదీల్లో సమ్మె చేస్తామని ప్రకటించిన క్రమంలో సీఎల్‌సీ ఆధ్వర్యంలో యాజమాన్యానికి, కార్మిక సంఘ నాయకులకు మధ్య చర్చలు సాగాయన్నారు. ఇందులో ఎటువంటి హామీకానీ, ఏ సమస్యా పరిష్కారం కాకుండానే సమ్మె విరమిస్తున్నట్టు నాయకులు ప్రకటించటం వెనుక కారణాలేమిటని వారు ప్రశ్నించారు. ప్లాంట్‌లో ప్రధాన కార్మిక సంఘాలు కార్మికులను అన్ని విధాల మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జి.గణపతిరెడ్డి, వరసాల శ్రీనివాసరావు, డీవీ.రమణారెడ్డి, కొమ్మినేని శ్రీనివాసరావు, దాలినాయుడు, గుమ్మడి నరేంద్ర, మహాలక్ష్మినాయుడు, లక్ష్మణరావు, నమ్మి సింహాద్రి, పుల్లయ్య, డేవిడ్ పాల్గొన్నారు.

టెన్త్ టాపర్స్‌కు నగదు ప్రోత్సాహం

పెందుర్తి, జనవరి 26: పదోతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అక్షర భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహక బహుమతులందజేయనున్నట్టు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జేసీబీ ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అత్యధిక మార్కులు సాధించిన వారికి రూ. 20 వేలు, రూ. 15 వేలు, రూ.10 వేలు బహుమతులిస్తామన్నారు. వివరాలకు 9885234443 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

బాధితునికి నష్ట పరిహారమివ్వాలి

శ్రీనగర్, జనవరి 26: జీవీఎంసీ 71వ వార్డు దుర్గానగర్‌లో శుక్రవారం అగ్ని ప్రమాద బాధితుడు పట్నాల సంతోష్‌ను జనసేన పీఏసీ సభ్యులు కోన తాతారావు పరామర్శించారు. షార్టు సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఆ కుటుంబానికి నష్ట పరిహారం అందజేయాలని అధికారులను కోరారు. ఈ కార్య క్రమంలో కరణం కనకారావు, చైతన్య, సోమశేఖర్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశాలతో స్నేహ భావం

అక్కిరెడ్డిపాలెం, జనవరి 26: ఆత్మీయ సమావేశాలు స్నేహభావం పెంపొందిస్తాయని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. 69వ వార్డు వెంకటేశ్వరకాలనీలో శుక్రవారం కాలనీ ఆత్మీయ సమావేశంలో ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. కాలనీ అధ్యక్షుడు ఎ.వీర్రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ బోగాది సన్యాసిరావు, ఈగలపాటి యువశ్రీ, జి.పార్వతీశం, వి. జీవన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **అయలాన్ :** మెలోడి, కిన్నెర, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్-3 (గాజువాక), తాతా (తగరపువలస)
- **కెప్టెన్ మిల్లర్ :** సంగం, వెంకటేశ్వర, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), కన్య-1 (గాజువాక), దుర్గ (మధురవాడ), సప్తగిరి (తగరపువలస), నటరాజ్ (పెందుర్తి)
- **నా సామిరంగ :** శ్రీకన్య, శ్రీలీలామహల్, మౌర్య కన్య-2 (గాజువాక)
- **హనుమాన్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, శారద, గోకుల్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ, సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి), మోహిని కాంప్లెక్స్ లక్ష్మీకాంత్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), రాములమ్మ (తగరపువలస)
- **గుంటూరు కారం :** జగదాంబ, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)
- **ఫైటర్ (హిందీ) :** రమాదేవి, కామేశ్వరి,

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 23, టమాటా 24, వంకాయలు (తెలుపు) 18, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 50, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 44, బీరకాయలు 48, ఆనపకాయలు 14, కాలీఫ్లవర్ 16, క్యాబేజి 16, క్యారెట్ 24, దొండకాయలు 24, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 74, అల్లం (పాతది) 120, బరబాటి 26, ముల్లంగి 18, నిమ్మకాయలు (కిలో) 68, గోరుచిక్కుడు 38, దోస కాయలు 34, వెల్లుల్లి (పెద్దవి) 280, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 44, ఆగాకర 84, పొటల్స్ 62, కీరదోస 24, కాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 56, చిలగడదుంపలు 26, కంద 54, దేముడు చిక్కుడు 28, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 20, మామిడి అల్లం 60, బొప్పాయి 32, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	565
విజయనగరం	569
శ్రీకాకుళం	569

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	100
ఫారం ధర	--	120
విత్ స్కిన్	--	210
స్కిన్‌లెస్	--	220

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 3లో..


జెండా ఎగువేస్తున్న జెడ్పీ మల్లయ్యనాయుడు, వీఎస్‌ఈజెడ్ కమిషనర్ శ్రీనివాస్, హెచ్‌పీసీఎల్ ఈడీ రత్నరాజ్, ఐలా కమిషనర్ జయచంద్ర

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

గాజువాక /ఉక్కుటౌన్‌షిప్, జనవరి 26: పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జోనల్ కార్యాలయంలో జెడ్పీ పి.సింహాచలం జెండా ఎగురవేశారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ టి.త్రినాథ్, కర్నవానిపాలెంలో బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జెండా ఆవిష్కరించారు. స్టీల్‌ప్లాంట్ ఇంటక్ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, డీఏవీ స్కూల్‌లో నైన్‌షాజీ, గాజువాకలో కాంగ్రెస్ నేత జెర్రిపోతుల ముత్యాలు, నడుపూరులో మంత్రి శంకర్‌నారాయణ, జెండా ఆవిష్కరించారు.

అగనంపూడిలో..

అగనంపూడి: ఏరియా ఆస్పత్రిలో వైద్యురాలు ఉష, ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. సత్రం జంక్షన్‌లోని మహాత్మాగాంధీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చిత్తా రామారావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుశీల్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులందజేశారు.

వేపగుంట, ఎన్ఏడీలో...

వేపగుంట: జోనల్ కార్యాలయంలో జెడ్పీ ఎం.మల్లయ్యనాయుడు జెండాను ఆవిష్కరించారు. శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో సంస్థ జీఎం రాధాకృష్ణ జెండా వందనం చేశారు. ఆర్.ఆర్.వి.పురం దరి ఆళ్వార్ క్యాంపస్‌లో క్యాంపస్ కో ఆర్డినేటర్ జీవీఎస్ భగవాన్ ఆధ్వర్యంగా గణతంత్ర వేడుకలు జరిగాయి.

ఎన్.ఎ.డీ జంక్షన్: కాకానినగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు జెండాను ఎగురవేశారు. కార్పొరేటర్ బొమ్మిడి రమణ, జగన్మోహనరావు, పాల్గొన్నారు. మర్రిపాలెం ఉడా కాలనీ, కరాస పాఠశాల, నేతాజీనగర్ డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ జెండా వందనం చేశారు.

వీఎస్ఈజెడ్‌లో...

కూర్మన్నపాలెం: వీఎస్‌ఈజడ్ కమిషనర్ ముప్పాళ్ల శ్రీనివాస్ జెండా వందనం చేశారు. ప్రగతిని వివరించారు. ఐఆర్ఎస్ ఆర్పి ప్రవీణ్ కుమార్, ఏడీసీ ప్రసన్న కుమార్, వర ప్రసాద్ వర్మ, శ్రీకాంత్ వివిధ కర్మాగారాల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో...

ఆటోనగర్: ఆటోనగర్ ఏపీఐఐసీ, ఐలా కార్యాలయాల్లో కమిషనర్ కె.జయచంద్ర, చైర్మన్ కె.సత్యనారాయణ రెడ్డి (రఘు) పతాకావిష్కరణ చేశారు. ఐలా ఉపాధ్యక్షులు కొల్లి ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చీకటి సత్యనారాయణ, పద్మావతి, సజ్జ పాండురంగ ప్రసాద్, ఎల్.బాపిరాజు, వేములపల్లి కిశోర్, అల్లూరి సత్యనారాయణరాజు, శేషగిరిరావు, రమాకాంత్, అంబిక, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాసీవాలో....

సూక్ష్మ, చిన్న, పరిశ్రమల కార్యాలయం (వాసివా)లో అధ్యక్షులు సజ్జా పాండురంగ ప్రసాద్ పతాకావిష్కరణ చేశారు. రామప్రసాద్, ప్రభాకర్, సాంబశివరావు, శేషగిరిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తిలో...

పెందుర్తి: మండల కార్యాలయంలో ఎంపీపీ మధుపాడ నాగమణి జాతీయ జెండా ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పిలి దేవి, సిబ్బంది పాల్గొన్నారు. శాఖా గ్రంథాలయంలో టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, నేతాజీ కాలనీలో సనాతన వైదిక ధర్మ ప్రచారకులు శాస్త్రి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు

భెల్ హెచ్‌పీవీపీలో

అక్కిరెడ్డిపాలెం: భెల్ హెచ్‌పీవీపీ క్రీడా మైదానంలో సీనియర్ కార్మికుడు జి.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కంపెనీ ఈడీ ఎస్.జితేందర్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించారు. ప్రతిభ చూపిన కార్మికులకు బహుమతులందచేశారు. తుంగ్లాం ప్రాథమిక పాఠశాల, సచివాలయం, ఎస్సీ కాలనీ, నాతయ్యపాలెం సచివాలయం వద్ద కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అక్కిరెడ్డిపాలెం హైస్కూల్లో హెచ్ఎం ఎంఎల్ఎస్ కాంతం పతాకావిష్కరణ చేశారు. సంద్రాన నూకరాజు, వరదాడ రమణ తదితరులు పాల్గొన్నారు. మిందిహైస్కూల్‌లో హెచ్ఎం పీవీఎస్ ఆంజనేయ జెండా ఎగురవేశారు. పీలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేదపండితులు శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులు జెండా ఎగురవేశారు.

మల్కాపురంలో..

మల్కాపురం: పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే గణబాబు, వైసీపీ నేత ఆడారి ఆనంద్‌కుమార్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. 40, 58 నుంచి 63 వార్డుల పరిధిలో కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, గులిగిందల లావణ్య, పుర్రె పూర్ణశ్రీ సురేష్, పీవీ సురేష్, కొణతాల సుధ, బల్ల లక్ష్మణరావు, గల్లాచిన్న పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాల్లో విశ్రాంత డీజీపీ నందూరి సాంబశివరావు జెండాను ఆవిష్కరించారు. షిప్‌యార్డు మైదానంలో సంస్థ సీఎండీ హేమంత్ కత్రీ రక్షణ సిబ్బందినుంచి గౌరవవందనం స్వీకరించారు. హెచ్‌పీసీఎల్‌లో సంస్థ ఈడీ రత్నరాజ్ జెండా ఆవిష్కరించారు. కోరమాండల్ ఎరువుల కర్మాగారంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.జ్ఞానసుందరం ఉద్యోగులకు రివార్డులు, సెక్యూరిటీ సిబ్బందికి శౌర్య పురస్కారాలను అందజేశారు. డీజీఎం హెచ్‌ఆర్ రెడ్డిపల్లిశ్రీనివాసరావు, హెచ్‌వోడీలు, సీఎస్‌వో నారాయణపాత్రుడు, ఉద్యోగులు పాల్గొన్నారు. పోలీసుస్టేషన్‌లో సీఐ సన్యాశినాయుడు, ములగాడ తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ దొడ్డి వీరభద్రరావు జెండా ఆవిష్కరించారు. గ్రామ మండలి వద్ద సీపీఐ పశ్చిమ కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ జాతీయజెండాను ఆవిష్కరించారు.



భెల్‌లో మాట్లాడుతున్న ఈడీ జితేందర్‌రెడ్డి


గౌరవ వందనం స్వీకరిస్తున్న షిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీ

ఎన్ఎస్‌టీఎల్‌లో...

గోపాలపట్నం: ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వరుగీస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 576 ప్లాటూన్‌కు చెందిన డీఎస్సీ క్యాడెట్లను నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కొత్తపాలెం, పద్మనాభనగర్, వెంకటాపురం, ఎల్లపువానిపాలెం ప్రభుత్వ పాఠశాలల్లో వేడుకలు జరిగాయి.

సింధియా: షిప్‌యార్డు వద్ద టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గణబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్పొరేటర్ గల్లా చిన్న, ఆర్ఆర్ రాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెంలో...

కూర్మన్నపాలెం: వడ్లపూడిలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ జెండా ఎగురవేశారు. కణితి 60 వసంతాల గాంధీ బొమ్మ సెంటర్లో గాంధీ విగ్రహానికి ప్రగడ వేణుబాబు నివాళులర్పించారు. ప్రగడ శ్రీను, దుగ్గపు దానప్పలు, శంకరరావు పాల్గొన్నారు. కణితి ఆసుపత్రి లో వైద్యులు శివయ్య, బాబీ, గోపి పతాకావిష్కరణ చేశారు. శ్రీనివాసనగర్‌లో టీడీపీ-జనసేన నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.



అవార్డులిస్తున్న కోరమాండల్ వీపీ జ్ఞానసుందరం


సెల్యూట్ చేస్తున్న ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వరుగీస్


చిన్నారులతో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు తదితరులు

ఐక్య పోరాటాలతో కేంద్రం దిగిరావాలి

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులురామచంద్రరావు


రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఉక్కు ఉద్యోగులు

కూర్మన్నపాలెం, జనవరి 26: కార్మికుల ఐక్య పోరాటాలతో కేంద్ర ప్రభుత్వం దిగిరావాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఎస్.రామచంద్రరావు పిలుపునిచ్చారు. కూర్మన్నపాలెం జంక్షన్‌లో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 1079వ రోజు చేరారు. ఈ సం దర్భంగా ఈశిబిరంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రజలు ఛీత్కరిస్తున్నారన్నారు. రిజర్వేషన్లను అమలు చేస్తున్న ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు బీజేపీ యత్నిస్తుండడం దారుణమన్నారు. ప్రధాని మోదీ కార్పొరేట్ శక్తుల చేతిలో కీలుబొమ్మగా మారారన్నా రు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అభివృద్ధి సాధ్యమన్నారు. అయితే, ప్రస్తుతం ప్రభుత్వ రంగాల పరిస్థితిని దారుణంగా మార్చుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉక్కు పోరాట కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూకో బ్యాంకు ఆవిర్భావ దినోత్సవం



వేడుకల్లో మాట్లాడుతున్న యూకో బ్యాంకు మేనేజర్ బి.సతీష్‌కుమార్

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 26: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు యూకో బ్యాంకు రీజనల్ డిప్యూటీ సర్కిల్ హెడ్ (ఆంధ్ర, తెలంగాణ) బి.మోతీలాల్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ శాఖ 40 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవం స్టీల్‌ప్లాంట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు, విద్య పర్సనల్, వాహనాల రుణాలను సకాలంలో అందిస్తున్నట్టు పేర్కొన్నారు. మేనేజర్ బి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ అప్రూవ్డ్ ప్రాజెక్టు హోంలోన్ ఒక్కరోజులోనే మంజూరు చేస్తామన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ ఖాతాదారులను సత్కరించారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ఉక్కు అధికారులు ఆర్‌పీ.శర్మ, కె.సంజీవరావు, శేగల్, స్టీల్‌ప్లాంట్ సీఐ వి.శ్రీనివాసరావు, కార్మిక నాయకులు మంత్రి రాజశేఖర్, డి.ఆదినారాయణ, జె.అయోధ్యరాం, నీరుకొండ రామచంద్రరావు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా అమ్మవార్ల పరస మహోత్సవం


అమ్మవారి పూజల్లో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

అక్కిరెడ్డిపాలెం, జనవరి 26: అక్కిరెడ్డిపాలెంలో ప్రతి ఏటా రిపబ్లిక్‌డే నాడు నిర్వహించే కుంచుమాంబ, దుర్గమాంబ అమ్మవార్ల పరస మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. హైస్కూల్ మైదానంలో వున్న అమ్మవార్ల ఆలయాలకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి, పసుపు కుంకుమలు సమర్పించి పూజలు చేశారు. సాయంత్రం కాలనీలో ఘటాలను ఊరేగించి ఆలయానికి తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, కార్పొరేటర్ గుడివాడ అనూష, గుడివాడ లతీష్, ఆలయ కమిటీ సభ్యులు పూజలు చేశారు.

గోపాలపట్నం: స్థానిక కొత్తపాలెంలోని పరదేశిమాంబ ఆలయ తీర్థ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. అమ్మవారికి విశేషాలంకరణలతో తెల్లవారు జామున ప్రత్యేక పూజలు నిర్వహించారు.వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఘనంగా పరస ఉత్సవం నిర్వహించారు.

వెంకటాపురంలో.. స్థానిక శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో నర్సింబిల్లి అమ్మవారి తీర్థ మహోత్సవం జరిగింది. జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జాతర కార్యక్రమం నిర్వహించారు.

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు ఫార్మాసిటీ పునరావాస కాలనీ లేమర్తి రామాలయం వద్ద శుక్రవారం సీతారాముల పరస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు సీతారాముల వారిని దర్శించుకొని పూజలు చేశారు. సాయంత్రం


సరిపల్లిలో నృత్యం చేస్తున్న చిన్నారులు


వెంకటాపురంలో భక్తుల పూజలు

ఆలయ ప్రాంగణంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పరస నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, గ్రామపెద్దలు ఇల్లపు ప్రసాద్ పాల్గొన్నారు.

పెందుర్తి: మండల పరిధి సరిపల్లిలోని ముత్యమాంబ పరస ఉత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం నుంచిఆలయం వరకు విద్యుత్‌దీపాలతో అలంకరించారు. అమ్మవారి మూలవిరాట్టుని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం కోలాటాలు, చిడతలు సాముగరిడీ, కర్రసాము విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

అన్ని రంగాల్లో స్టీల్‌ప్లాంట్ ముందడుగు: సీఎండీ


మాట్లాడుతున్న ఉక్కు సీఎండీ అతుల్‌భట్

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 26: విశాఖ స్టీల్‌ప్లాంట్ అన్ని రంగాల్లో ముందుకు సాగటం తోపాటు, అత్యాధునిక సాంకేతికను వినియోగించి ఉత్పత్తి సాధిస్తున్నట్టు స్టీల్ ప్లాంట్ సీఎండీ అతుల్‌భట్ అన్నారు. కృష్ణా మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించారు. పరిశ్రమ లాభాల బాటలో పయనించేందుకు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బాగ్చి, ఎస్‌సీ.పాండే, సీఈవో ఎస్.కరణరాజు, వీఎంఎస్ అధ్యక్షురాలు నఫూర్‌భట్, సీఐ ఎస్ఎఫ్ కమాండెంట్ హనీఫ్, ఉన్నతాధికారులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

400 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ


ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

గాజువాక, జనవరి 26: గాజువాక చైతన్యనగర్‌లోని విద్యావికాస్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులు 400 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. పాతగాజువాక నుంచి శ్రీనగర్ వరకు ఈ ర్యాలీ సాగింది. ముందుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డైరెక్టర్ వశిష్ఠ, ప్రిన్సిపాల్ కిరణ్, ప్రతినిధులు గుడివాడ శ్రీనివాసరావు, నాగేంద్ర, మహేంద్రసతీష్ పాల్గొన్నారు.

వైసీపీ ఓటమి ఖాయం: ఎమ్మెల్యే గణబాబు


భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం, జనవరి 26: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అన్ని రంగాలను నాశనం చేశారని, ఈ నేపథ్యంలోనే హ్యాపీగా దిగిపోతానన్నారని పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు(గణబాబు) పేర్కొన్నారు. చింతలలోవ కార్పొరేటర్ గల్లాన్న కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ విద్యా వ్యవస్థ నాశనమైందన్నారు. పెట్టుబడులు పెట్టిన వారు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయారన్నారు. ఒక్క అభివృద్ధి పని చేయకపోయినా పదిలక్షల కోట్లు అప్పు చేశారని ఎద్దేవా చేశారు. ఇసుక, మద్యం ద్వారా అయినకాడికి దోచుకున్నారన్నారు. రానున్న ఎన్నికలలో వైసీపీకి ఓటుతో జనమే బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో నక్కా లక్ష్మణరావు, కాకి పోలిరెడ్డి, నీలాపు జోగి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలోనే సంతోషం

సింధియా: తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉండేవారని ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ 63వ వార్డు చింతలలోవలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గల్లాచిన్న, నాయకులు జెర్రిపోతుల నరసింగరావు, ఇమిడిశెట్టి శ్రీకాంత్, కృష్ణ, అమెరికా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం: ఆడారి


రక్తదాతలతో ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం, జనవరి 26: గత ఎనిమిదేళ్లగా పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి అనేక మంది ప్రాణాలు కాపాడడం అభినందనీయమని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, పశ్చిమ వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శ్రీహరిపురంలోని శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పీవీ సురేశ్, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయ్‌ప్రసాద్, కార్పొరేటర్లు కొణతాలసుధ, గుండపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు, లావణ్య, వంశీరెడ్డి, జనసేన నాయకులు బొడ్డేపల్లి రఘు, బీశెట్టి గోపాల్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన ఎల్‌వీనగర్ వాసులు


పార్టీ కండువా వేసి స్వాగతిస్తున్న జనసేన నేత కోన తాతారావు

ఆటోనగర్, జనవరి 26: యువతకు ఉపాధికి మార్గం చూపే నాయకుడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అని ఆ పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు అన్నారు. 70వ వార్డు జనసేన అధ్యక్షురాలు లంకల మురళీదేవి ఆధ్వర్యంలోఎల్‌వీ నగర్‌కు చెందిన తుంపాల చిరంజీవి, సుమారు వంద మంది అనుచరులు శుక్రవారం జనసేనలో చేరారు. వారికి కోన కండువా వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి, కనకారావు, కాదా శ్రీను, కేవీ సూరిబాబు, కనకరాజు, వెంకటరావు, అప్పారావు పాల్గొన్నారు.

గ్రీన్‌సిటీలో ఉత్సాహంగా 3కే మారథాన్


గ్రీన్‌సిటీ 3కె మారథాన్‌లో పాల్గొన్న చిన్నారులు

కూర్మన్నపాలెం, జనవరి 26: వైజాగ్ ప్రొఫైల్స్ గ్రీన్‌సిటీలో లక్ష్య బ్యాడ్మింటన్ అకాడమీ కోచ్ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని కాలనీవాసులు, క్రీడాకారులు, విద్యార్థులకు 3కే మారథాన్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పూర్వనేవీ కమాండర్ నాయుడు పాల్గొని జెండా ఎగుర వేశారు.పోటీల్లో విజేతలకు బహుమతులందించారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్స్ ఎండీ సురేష్ కుమార్, డైరెక్టర్ కృష్ణారావు, సునీల్, గణేష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థి అనుమానాస్పద మృతి

కొమ్మాది, జనవరి 26: పదో తరగతి విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఐ వై. రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా ఇలిపురానికి చెందిన వైద్యుడు రవికుమార్ కుమారుడు ఎస్.నిఖిల్‌వినాయక్ (15) మారికవలసలోని ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. గత ఏడాది ఆగస్టులో తోటి విద్యార్థులతో గొడవ జరిగి గాయపడడంతో కుటుంబసభ్యులు ఇంటికి తీసుకువెళ్లారు. కొద్దిరోజుల తర్వాత తిరిగి పాఠశాలకు పంపించారు. ఈనెల 24న హాస్టల్ ఇన్‌చార్జి, రవికుమార్‌కు ఫోన్ చేసి నిఖిల్‌కు జ్వరంగా ఉందని చెప్పడంతో అతనికి రూ.వెయ్యి ఫోన్‌పే చేశారు. దీంతో హాస్టల్ సిబ్బంది చికిత్స చేయించారు. అనారోగ్యం కారణంగా శుక్రవారం ఉదయం జెండా వందనానికి వెళ్లకుండా టిఫిన్ చేసి రూమ్‌లోనే ఉన్నా డు. మధ్యాహ్నం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందినట్టు తోటి విద్యార్థులు సమాచారం ఇచ్చారు. విద్యార్థి జేబులో టెన్త్ ఫెయిల్ అవుతానన్న భయంతో ఆత్మహత్య చేసుకుంటున్నటు లెటర్ ఉంది. తమ కుమారుడి మృతిపై అను మానం ఉందని మృతుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.


కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జేసీ విశ్వనాథన్


సైనిక వందనం స్వీకరిస్తున్న వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా


పరేడ్‌ను తిలకిస్తున్న పోర్టు చైర్మన్ అంగముత్తు

త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

▸▸ కలెక్టర్ మల్లికార్జున
▸▸ ఘనంగా రిపబ్లిక్ డే

మహారాణిపేట, జనవరి 26: ఎంతో మంది త్యాగంనుంచి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కలెక్టర్ కలెక్టర్ ఏ మల్లికార్జున పిలుపునిచ్చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలను నిర్వహించారు. కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ జా తీయ జెండాను ఎగురవేశారు. అనంతర పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డీఆర్వో కె. మోహన్ కుమార్ పరిపాలనా అధికారి ఈశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..

టీడీపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకల నిర్వహించారు. శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగు రవేశారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, సౌత్ ఇన్‌చార్జి గండి బాబ్జీ, విజ య్‌బాబు, విలూరి చక్రవర్తి, ఈతలపాక సుజాత, బుడమూరు గోవింద్ తది తరులు పాల్గొన్నారు.సమాచార శాఖ పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సమాచార శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు వి మణిరామ్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. డీపీఆర్వో, సిబ్బంది, సెట్విజ్ కార్యాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు. జడ్పీ కార్యాలయంలో చైర్‌పర్సన్ జే సుభ ద్ర జెండా ఆవిష్కరించారు. జెడ్పీ సీఈవో పోలినాయుడ పాల్గొన్నారు. భారతీయ మత్స్య పరిశోధనా సంస్థ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా ని ర్వ హించారు. ఎఫ్ఎస్ఐ కార్యాలయంలో అధికారి డీ బామిరెడ్డి పతాకాన్ని ఎగురవేశారు. వన్‌టౌన్‌లోని ఈద్గా ప్రాంతంలో దారుల్ హిక్మ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అక్కయ్యపాలెం: ముస్లిం తాటిచెట్లపాలెంలోని ఉర్దూ పాఠశాలలో కార్పొరేటర్, జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్ బానాల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హెచ్ఎం శాంతికుమారి, నాయకులు హబీబ్, గోపి, పోలిరాజు, తిరుపతి, ప్రసాద్, వెంకట్, గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. లక్ష్మీనారాయణపురంలో నేషనల్ పోర్టు ట్రస్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా హెచ్ఎం బి.లక్ష్మీనరస జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ మేరకు ఎన్‌సీసీ అధికారి ఎంఎస్‌వీ విశ్వనాథం, ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాసరావు, ఎ.సునందర్, మాణిక్యం, కిశోర్, లలిత, పాల్గొన్నారు.ముస్లిం తాటిచెట్లపాలెంలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ కమల్‌జిత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా


బెలూన్లను ఎగురవేస్తున్న ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్

400 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన


బీచ్‌లో జాతీయ పతాకంతో బీజేపీ నాయకులు

విశాఖపట్నం: బీజేపీ నాయకులు ఆర్కే బీచ్‌లో400 మీటర్ల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. సాయంత్రం ఏర్పాటు చేసి సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కోస్టుగార్డు సిబ్బంది హెలికాప్టర్లతో విన్యాసాలు చేశారు.


వన్‌టౌన్‌లో గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న ముస్లింలు


సమాచార పౌరసంబంధాల కార్యాలయంలో వేడుకలు


సీతమ్మధార సమీపాన భారతమాత విగ్రహం వద్ద ..

భరతమాతకు వందనం

సీతమ్మధార: సీతమ్మధారకు వెళ్లే కూడలిలోని భారతమాత విగ్రహం వద్ద రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విగ్రహ వ్యవస్థాపకులు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, భారత మాత పరస చైర్మన్ ప్రొఫెసర్ కందర్ప విశ్వనాథ్ విచ్చేసి విగ్రహానికి పూలమాల వేసి వందనలు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జండాను ఎగురవేశారు. డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ జాతీయ జెండాను ఎగురువేశారు. ద్వారకానగర్‌లోని రవీం ద్రభారతి పాఠశాల విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. డాక్టర్ విశ్వతేజ, పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పలత, జోనల్ ఇన్‌చార్జి ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు. ద్వారకాగనగర్‌లోని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌లో సంస్థ వ్యవస్థాపకులు, ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్స్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 225 మంది ఉద్యోగులు, విద్యార్థులు రక్తదానం చేశారు. సీతమ్మధార జనసేన పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. వైసీపీ కార్యాలయంలో సమన్వయకర్త కేకే రాజు జాతీయ జెండాను ఎగురవేశారు.

జ్ఞానాపురం: జీవీఎంసీ జ్ఞానాపురం జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. సెయింట్‌జోసెఫ్ మహిళాకళాశాల, జూబ్లీ ఇం గ్లీష్ మీడియం స్కూల్, సెయింట్‌పీటర్స్ పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. సీపీఐ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణ పతాకాన్ని ఎగురవేశారు. ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో భాగంగా నిర్వహించి పరేడ్‌లోసెయింట్‌జోసెఫ్ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థిని కె. కేధశ్రీ పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.


తాటిచెట్లపాలెంలోని కేంద్రీయ విద్యాలయంలో సాంస్కృతిక ప్రదర్శనలు

విశాఖపట్నం: విశాఖపట్నం పోర్టు 2027 నాటికి 100 మిలియన్ టన్నుల కార్గోను హ్యాండ్లింగ్ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నదని చైర్మన్ ఎం.అంగముత్తు ప్రకటించారు. రిపబ్లిక్ డే సందర్భంగా అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. 2023 - 24 లో 80 మిలియన్ టన్నుల సరకు రవాణా చేస్తామన్నారు. రైల్వే, భారత జాతీయ రహదారుల సంస్థలతో కలిసి రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్, సీఐఎస్ఎఫ్ కమాండెంట్, చీఫ్ విజిలెన్స్ అధికారి, కార్యదర్శి పాల్గొన్నారు.

తూర్పు నౌకాదళంలో ...

తూర్పు నౌకాదళంలోని ఐఎన్ఎస్ సర్కార్స్‌లో రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయిఇ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా పరేడ్‌ను సమీక్షించారు. ఇందులో యుద్ధనౌకలు, సబ్‌మెరైన్లు, వివిధ విభాగాల నుంచి 600 మంది పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన వారిని అభినందించారు. వచ్చే నెలలో మిలాన్ -24కు 50 దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని, 20కి పైగా నౌకలు, యుద్ధ విమానాలు పాల్గొంటాయన్నారు.

ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయంలో

మర్రిపాలెంలోని ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయంలో అధికారిణి విశ్వంజలి గైక్వాడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ పక్వాడ్ నిర్వహించారు.

రూ.3,004 కోట్లతో నిరంతర విద్యుత్: సీఎండీ

ఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కోసం రూ.3,004 కోట్లతో పనులు చేపడుతున్నామని సీఎండీ పృథ్వీతేజ్ అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా కార్పొరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యుత్ పంపిణీ నష్టాలు తగ్గించి, దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. 2,924 ఆదిమజాతి గిరిజన గ్రామాల్లో 18,620 ఇళ్లకు ఫిబ్రవరి చివరికి ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తామన్నారు. డైరెక్టర్లు రమేశ్‌ప్రసాద్, డి.చంద్రం, సూర్య ప్రతాప్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పీటీడీలో...

ద్వారకాబస్‌స్టేషన్: ప్రజారవాణాశాఖ(పీటీడీ) విశాఖరీజియన్ ద్వారకాకాంప్లెక్సులో రీజనల్ మేనేజర్ అందవరపు అప్పలరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్టేషన్ మేనేజర్ అమర సింహుడు, తదితరులు పాల్గొన్నారు. విశాఖ రేంజ్ పోలీస్ కార్యాలయంలో ఐజీ ఎస్.హరికృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

పూర్ణామార్కెట్: 35వ వార్డులో జీవీఎంసీ పాఠశాలలో కార్పొరేటర్ విల్లూరి భాస్కరావు పాల్గొని జెండా ఎగురవేశారు. ఎంవీడీఎం పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ ఫెరల్‌సిటీ, గీతం బ్లడ్‌బ్యాంక్ సంయుక్తగా రక్తదానశిబిరం నిర్వహించారు. డాక్టర్ కుప్పలి సురేష్ బాబు, రోటరీ క్లబ్ విశాఖ ప్రెసిడెంట్ రతన్‌కిషోర్ చౌహాన్, శ్రీనివాస్‌జైన్, రాజు అశోక్, భాను, గ్లోరీపాల్గొన్నారు. టౌన్ హాల్ వద్ద విశాఖపట్నం క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

మురళీనగర్: మాధవధారలోని విశాఖ రవాణా శాఖ కార్యాలయంలో డీటీసీ జి.సి.రా జారత్నం జెండా ఆవిష్కరణ చేపట్టారు. మురళీనగర్ వాకర్స్ క్లబ్‌లో అధ్యక్షులు పల్లా.చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్సు పార్కులో కమిటీ అధ్యక్షులు సనపల.వరప్రసాద్ అధ్యక్షతన జెండావందనం చేశారు.

కంచరపాలెం: జ్యోతి నగర్, కప్పరాడ, సుభాష్ నగర్, కంచరపాలెం పాఠశాలల్లో మండల విద్యాశాఖాధికారులు ఎ. సోమేశ్వరరావు, బి.దివాకర్ పాల్గొని జండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాత ఐటీఐలో ఆర్డీడీ ఆర్.వి.రమణ పాల్గొని జండా ఆవిష్కరించారు. కెమికల్ కళాశాలలో ప్రిన్సిపాల్,డా.కె.వి.రమణ, ఆర్పీపేట ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం ఆర్.శ్రీనివాసరావు,స్థానిక కార్పొరేటర్.ఎస్.రాజశేఖర్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. స్వా తంత్ర్యం సాధనలో కృషి చేసిన నాయకులను గుర్తు చేసుకున్నారు.

ప్రగతి పథంలో వాల్తేరు డివిజన్: డీఆర్ఎం

విశాఖపట్నం: వాల్తేరు డివిజన్ ప్రగతి పథంలో పయనిస్తూ సరకు రవాణాలో భారతీయ రైల్వేలోని తొలి ఐదు డివిజన్లలో ఒకటిగా నిలుస్తోందని డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం రైల్వే గ్రౌండ్‌లో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. రైల్వే పోలీసులనుంచి వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూగత డిసెంబరు నాటికి 54.42 మిలియన్ టన్నుల సరకు రవాణా చేసి గత ఏడాదితో పోల్చితే ఇప్పటికే తొమ్మిది శాతం పురోగతి సాధించామన్నారు. అధికారులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.


గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఆర్ఎం

సంక్షేమం, అభివృద్ధీ...

... 5వ పేజీ తరువాయి

సముద్రంలో చేపల పెంపకానికి పది కేజ్ కల్చర్ యూనిట్లు ఏర్పాటుచేశామన్నారు. గడచిన తొమ్మిది నెలల్లో 1,66,829 మంది సామాజిక పింఛనుదారులకు రూ.413 కోట్లు పంపిణీ చేశామన్నారు. బ్యాంకు లింకేజ్ ద్వారా ఇప్పటివరకు 12,406 స్వయంశక్తి సంఘాలకు రూ.967 కోట్లు రుణ సదుపాయం కల్పించామన్నారు. 'ఆసరా' పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రుణమాఫీ కింద రూ.177.52 కోట్లను 2,52,214 మంది మహిళల ఖాతాల్లో జమ చేశామన్నారు. కళ్యాణమస్తు కింద 1,319 మంది లబ్ధిదారులకు రూ.8.16 కోట్లు మంజూరుచేశామని, జగనన్న దీవెన కింద 4,486 మంది ఎస్సీ విద్యార్థులకు రూ.11.75 కోట్లు, 39,226 మంది బీసీ విద్యార్థులకు రూ.112 కోట్లు, 1641 మంది మైనారిటీ విద్యార్థులకు రూ.5.7 కోట్లు మంజూరుచేశామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు, భవనాల శాఖల ద్వారా రోడ్లు, భవన నిర్మాణాలు, తాగునీటి సరఫరాకు సుమారు రూ.140 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు.

నగరం, గ్రామీణ ప్రాంతంలో 197 లేఅవుట్‌లలో పేదల కోసం రూ.2,357 కోట్లతో 1.31 లక్షల ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. నగరంలో ఇప్పటివరకు రూ.482 కోట్ల వ్యయంతో 80,530 ఇళ్లకు భూగర్భ విద్యుత్ కనెక్షన్ ఇచ్చామన్నారు. జిల్లాలో రూ.42,684 కోట్ల పెట్టుబడితో ఏర్పాటుచేసిన మూడు భారీ పరిశ్రమలు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిశ్రమల్లో 60 వేల మందికి ఉపాధి లభించనున్నదన్నారు. ఎండాడలో 2.33 ఎకరాల్లో ఫైవ్‌స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదించామన్నారు. నగరంలో రోడ్డు ప్రమాదాలు 34 శాతం తగ్గాయన్నారు. ఈ విషయంలో పది లక్షల జనాభా దాటిన నగరాల్లో విశాఖపట్నం రెండో స్థానంలో నిలిచిందన్నారు. నగరానికి వచ్చే పర్యాటకులను ఆకర్షించడానికి తెన్నేటి పార్కు వద్ద రూ.కోటితో ఫ్లోటింగ్ బ్రిడ్జి పనులు ప్రారంభించామని, నెలాఖరు నాటికి అందుబాటులోకి రానున్నదన్నారు. ఎంజీఎం మైదానంలో రూ.250 కోట్లతో ఫైవ్‌స్టార్ హోటల్, బీచ్ సంబంధ క్రీడలు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు ఆహ్వానించామన్నారు. కైలాసగిరిపై రూ.ఐదు కోట్లతో జిప్‌లైనర్, స్కై సైక్లింగ్, గ్లాస్ స్కై వాక్ బ్రిడ్జి, సాహస క్రీడలు ఏర్పాటు చేస్తామన్నారు. వీఎంఆర్‌డీఏ పరిధిలో మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణాలకు రూ.97 కోట్లు కేటాయించామన్నారు నగర పాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దేశంలో నాలుగో స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. నగరంలో రోజువారీ సేకరించిన చెత్త నుంచి 15 మెగావాట్ల విద్యుత్ తయారీ కేంద్రం అందుబాటులోకి వచ్చిందన్నారు. స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.1,000 కోట్లతో 61 పనులు ప్రతిపాదించగా ఇప్పటివరకు రూ.543 కోట్లతో 55 పనులు పూర్తిచేశామన్నారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యనార్, జేసీ కేఎస్ విశ్వనాథన్, డీఆర్వో మోహన్‌కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆస్పత్రులకు బెదిరింపులు

... 5వ పేజీ తరువాయి

పరిస్థితుల్లో వచ్చే రోగులకు మాత్రం వైద్యం అందిస్తామని చెబుతున్నాయి. ప్రభుత్వం స్పందించకపోతే అత్యవసర వైద్య సేవలను కూడా నిలిపివేయాలని భావిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసినప్పటికీ... కొనసాగుతున్నాయంటూ ప్రభుత్వం మాత్రం అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేయిస్తుండడం గమనార్హం. దీనివల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆస్పత్రుల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. జిల్లాలోని ఆరోగ్యశ్రీ అధికారులు కూడా యథావిధిగా సేవలు అందుతున్నట్టు చెబుతుం డడం గమనార్హం.

ప్రయాణికులకు తిప్పలే

... 5వ పేజీ తరువాయి

నడిచే బస్సులన్నింటినీ సీఎం సభకు మళ్లిస్తున్నారు. అదేవిధంగా పాడేరు పీటీడీ డిపోలో 45 బస్సులు వుండగా, వీటిలో 22 బస్సులను సీఎం సభకు కేటాయించామని డీపీటీవో వి.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం సభకు జనాలను తరలించేందుకు ప్రతి మండలానికి రెండు బస్సులు పంపుతున్నట్టు చెప్పారు. అందువల్ల శనివారం పలు రూట్లలో బస్సు సర్వీసులను రద్దు చేశామన్నారు.

ప్రైవేటు బస్సులు కూడా...: సంగివలస సభకు జనాన్ని తరలించేందుకు వైసీపీ నాయకులు ప్రైవేటు విద్యా సంస్థల బస్సులను కూడా బలవంతంగా తీసుకున్నారు. తాము బస్సులు తీసుకున్నామని చెప్పి...విద్యా సంస్థలకు సెలవు ఇచ్చేసి, పార్టీకి చెడ్డపేరు తెస్తే ఊరుకోబోమని ఆయా యాజమాన్యాలను హెచ్చరించారు. బస్సులు లేకపోయినా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలని, సెలవు మాత్రం ఇవ్వకూడదని స్పష్టంచేశాయి.

నాడు టీడీపీకి మొండిచేయి: గత నెలలో తెలుగుదేశం పార్టీ భోగాపురం మండలం పోలిపల్లిలో 'యువగళం..నవశకం' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించింది. దీనికి రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చారు. ఈ సభ కోసం బస్సులు కావాలని ఆర్టీసీ ఎండీకి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు లేఖ రాస్తే, ముందు అంగీకరించి, ఆ తరువాత ఇవ్వలేమని చేతులెత్తేశారు. ప్రైవేటు సంస్థల నుంచి సమీకరించుకోవాలని ప్రయత్నిస్తే...ఆయా సంస్థల యాజమాన్యాలను బెదిరించారు. బస్సులు ఇస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. దాంతో టీడీపీ శ్రేణులు సొంత వాహనాలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలపై సభకు వెళ్లారు. సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనే ఆర్టీసీ బస్సులు ఇవ్వలేదని నాడు అధికారులు చెప్పుకొచ్చారు. ఇప్పుడు సగం బస్సులను వైసీపీ సభ కోసం ఇవ్వడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలగవా?..అని టీడీపీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.

ఎక్సైజ్ శాఖలో బదిలీలు

... 5వ పేజీ తరువాయి

జిల్లా నెల్లిమర్ల ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా, నెల్లిమర్ల రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావును విశాఖపట్నం-2 డిపో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా, పార్వతీపురం మన్యం జిల్లా ఆఫీస్‌లో పనిచేస్తున్న సీహెచ్ చక్రవర్తిని విశాఖపట్నం రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా, శ్రీకాకుళంలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కె.సూర్యకుమారిని అనకాపల్లి రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్ పనిచేస్తున్న ఎస్‌వీ రమణమూర్తిని విశాఖపట్నం డిస్టిలరీ వింగ్‌కు, విజిలెన్స్ వింగ్‌లో పనిచేస్తున్న కేవైఎన్‌బీఆర్ కుమార్‌ను విశాఖపట్నం, విజయనగరం డిస్టిలరీ వింగ్‌కు, సంకిలి షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పిన్నింటి శ్రీనివాసరావును విశాఖపట్నం-1 డిపో పరిధిలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. కోటపాడులోని పీఎంకే డిస్టిలరీస్‌లో పనిచేస్తున్న డి.శేషుకుమారిని అనకాపల్లి డిపోకు, ఇచ్ఛాపురం సమీపాన పురుషోత్తపురం చెక్ పోస్టులో పనిచేస్తున్న కె.లక్ష్మిని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల డిపోకు, చిత్తూరు జిల్లా ఎంపీ డిస్టిలరీస్‌లో పనిచేస్తున్న కె.సునీతను శ్రీకాకుళం, విజయనగరం జిల్లా డిస్టిలరీ వింగ్‌కు బదిలీ చేశారు.

కోయంబత్తూరు, చెన్నైకు ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, జనవరి 26: ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని న్యూ జలపాయ్‌గురి నుంచి కోయంబత్తూర్‌కు, షాలిమార్ నుంచి చెన్నై సెంట్రల్‌కు ఒకవైపు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. 05795 నంబరు గల రైలు ఈనెల 29న (సోమవారం) రాత్రి 9.15 గంటలకు న్యూ జలపాయ్‌గురిలో బయలుదేరి మర్నాడు రాత్రి 11.10 గంటలకు విశాఖ చేరి తిరిగి 11.35 గంటలకు ప్రారంభమై, మర్నాడు (బుధవారం) రాత్రి 8.30 గంటలకు కోయంబత్తూర్ చేరుతుంది.

షాలిమార్-చెన్నై సెంట్రల్..: 02841 నంబరు గల రైలు ఈనెల 29న (సోమవారం) మధ్యాహ్నం 2.35 గంటలకు షాలిమార్‌లో బయలుదేరి మర్నాడు తెల్లవారుజాము 3.50 గంటలకు విశాఖ చేరుతుంతుంది. ఇక్కడ నుంచి 4.10 గంటలకు బయలుదేరి అదేరోజు (మంగళవారం) సాయంత్రం 5.00కు చెన్నై సెంట్రల్ చేరుతుంది.

రైతులు, జవానులపై ఆడియో సాంగ్స్ విడుదల

డాబాగార్డెన్స్, జనవరి 26: రైతులు, సైనికుల గొప్పతనంపై రూపొందించిన పాటల ఆడియోను యూవీఆర్ ఆర్ట్స్ అధినేత రామ్‌నాథ్‌శాస్త్రి, రచయిత జైసింహ ఆధ్వర్యంలో రచయిత చిన్ననాటి మిత్రులు బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ టి.సింహాచలం, నరేంద్ర చేతులమీదుగా శుక్రవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత జైసింహ మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు 13 పాటలు రాసినట్టు చెప్పారు. ప్రతాప్ అండ్ శ్యామ్, రాజానంద్ మ్యూజిక్ అందివ్వగా, పడాల సురేష్, కల్యాణ్‌మోహన్ ఈపాటలను పాడారని చెప్పారు. ఈవీఆర్ ఆర్ట్స్ అధినేత ఈవీ రామ్‌నాథ్‌శాస్త్రి, జీఆర్‌కే అధినేత డి.ఈశ్వరరావు, గాయకులు, సినీప్రియులు పాల్గొన్నారు.

'డాక్టర్ కూటికుప్పలకు' గవర్నర్ అభినందన

కంచరపాలెం: గణతంత్రదినోత్సవం సందర్భంగా విజయవాడలో ఎట్ హోం ఫంక్షన్ వద్ద నిర్వహించిన వేడుకలకు నగరానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.కూటికుప్పల సూర్యారావు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ డి.అబ్దుల్ నజీర్‌ను డా.కూటికుప్పల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆయనను అభినందించారు.

హీరోయిన్ లావణ్య త్రిపాఠి రాక రేపు

సీతంపేట, జనవరి 26: జాతీయ పరిశుభ్రతా దినోత్సవాల్లో భాగంగా ఈ నెల 28న నిర్వహిస్తున్న బీచ్ క్లీనింగ్‌లో సినీ హీరోయిన్ లావణ్య త్రిపాఠి హాజరవుతున్నట్టు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వైఎంసీఏ బీచ్ వద్ద స్థానికులతో కలిసి బీచ్‌ను పరిశుభ్రం చేయనున్నట్లు తెలిపారు.

స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం

▸▸ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 26: విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎంతో మంది ప్రాణాత్యాగాలతో, ఆకాంక్షలతో ఏర్పా టైన మణిహారమని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ఉక్కుహౌస్‌లో శుక్రవారం పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తాను రాజీనామా చేశానని, స్పీకర్ ఫార్మేట్‌లో అందించి, ఆమోదించాలని పలుమార్లు కోరినప్పటికీ స్పందించని స్పీకర్ ఇప్పుడు ఆమో దించారన్నారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని ఆరోపించారు. రానున్నది టీడీపీ-జనసేన ప్రభుత్వమని, మేనిఫెస్టోలో స్టీల్‌ప్లాంట్ అంశాన్ని చేరుస్తామన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని, దీంతో స్టీల్‌ప్లాంట్, కార్మికవర్గం, నిర్వాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఉక్కు పరిరక్షణకు ప్రాణ త్యాగాలకైనా సిద్ధమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. స్టీల్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి విల్లా రామ్మోహన్‌కుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరాం, నీరుకొండ రామచంద్రరావు పాల్గొన్నారు.

వైసీపీ ఓటమి ఖాయం: గండి బాబ్జీ


గండి బాబ్జీ

మహారాణిపేట, జనవరి 26: వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ సౌత్ ఇన్‌చార్జి గండిబాబ్జి అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నవరత్నాలు అంటూ సీఎం జగన్ నవమోసాలు చేస్తున్నారన్నారు. బెస్ట్ ముఖ్యమంత్రి అనిపించుకుంటానని చెప్పిన ఆయన 2024 వచ్చే సరికి మళ్లీ గెలుస్తానో లేదో అపనమ్మకంతో ఉన్నారని తెలిపారు. జగన్ బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తీ వ్ర అన్యాయం చేశారన్నారు. ప్రాథమిక పాఠశాలల విలీనంపేరిట పేద విద్యార్థులను విద్యకు దూరం చేశారన్నారు.

ఎగ్ కార్ట్‌ల ప్రారంభం


ఎగ్ కార్ట్ ప్రారంభిస్తున్న అతిథులు

దొండపర్తి, జనవరి 26: నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ (నెక్) వ్యవస్థాపకుడు డాక్టర్ బీవీ రావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. దీనిలో భాగంగానే ఆనందపురం మండలం గండిగుండంలో, దేవరాపల్లి మండలం రైవాడ గ్రామంలో ఎగ్ కార్ట్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్ జోనల్ చైర్మన్ టీయూ భాస్కర్, వైస్ చైర్మన్ ఎస్‌వీ రామకృష్ణారెడ్డి, సభ్యులు జీఆర్కే చౌదరి, జి. అప్పారావు, జోనల్ కోశాధికారి వై.శ్రీనివాసరావు, వర్మ, ఎం.శివ రామకృష్ణ, ఎంవీ అరవింద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కుతోపాటు రాష్ట్ర ప్రయోజనాలూ తాకట్టు'

▸▸ తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

డాబాగార్డెన్స్, జనవరి 26: విశాఖ ఉక్కుతో పాటు రాష్ట్ర ప్రయోజనాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాకట్టుపెట్టారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విమర్శించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రజలు అమరావతిని ఏకైక రాజధానిగా కోరుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే విశాఖ నుంచి పోటీ చేయాలన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏంచేశారో సమాధానంచెప్పాలన్నారు. ఏ ముఖం పెట్టుకొని భీమిలిలో ఉత్తరాంధ్ర బహిరంగ సభకుసిద్ధమవుతున్నారో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో బి.దొరబాబు, డా.వహూర్‌నికుంజ్, బి.రమాదేవి, జి.హేమలత పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్ట్ స్టేషన్ సీఐగా చక్రధరరావు బాధ్యత స్వీకరణ


చక్రధర్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న సిబ్బంది

మర్రిపాలెం: ఎయిర్‌పోర్ట్ పోలీసుస్టేషన్ సీఐగా వి.చక్రధరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ సిటీ తూర్పు నేర పరిశోధన విభాగం నుంచి ఇక్కడికి వచ్చారు. బా ధ్యతలు స్వీకరించిన ఆయనకు ప్రస్తుత సీఐ బీఎండీ ప్రసాద్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

'మోదీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం'

సిరిపురం, జనవరి 26: రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి, దానికి మద్దతు ఇస్తున్న వారిని ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని పరిరక్షించుకోగలమని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు పేర్కొన్నారు. శుక్రవారం రిపబ్లిక్‌డే సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ఫిబ్రవరి 16న పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్, ఐఎఫ్‌టీయూకార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, పీఓడబ్ల్యూ కార్యదర్శి ఎం.లక్ష్మి, ఎం.జగ్గునాయుడు పాల్గొన్నారు.

'రెల్లి సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి'

మహారాణిపేట: రానున్న ఎన్నికల్లో రెల్లి సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని మాజీ ఐఆర్ఎస్ అధికారి, రెల్లి కుల సంక్షేమం రాష్ట్ర ప్రధాన సలహాదారుడు వడ్డాది అప్పలరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం రెల్లివీధిలోసంఘం నాయకులతో కలసి ఆ యన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రెల్లికులస్తులు సుమారు 11 లక్షల మంది ఉన్నా, ఒక్క సీటూ కేటాయించకపోవడం అన్యాయమన్నారు. నేతలు సింగంపల్లి కళ్యాణ ముని, కస్తూరి వెంకటరావు ఎస్ మల్లీశ్వరరావు, సత్యనారాయణ ఉన్నారు.

మహిళ ఆత్మహత్య


లలిత మృతదేహం

కూర్మన్నపాలెం, జనవరి 26: మహిళ ఆత్మహత్య చేసుకున్నారు. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలివి.. జీవీఎంసీ 86వ వార్డు ఉడాఫేజ్-1లో ఎం.లలిత (60), భర్త కృష్ణంరాజు నివాసముంటున్నారు. కొన్నేళ్లుగా మానసిక వ్యాధితో బాధపడుతున్న ఆమె శుక్రవారం ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్ఐ రాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి'

డాబాగార్డెన్స్, జనవరి 26: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డాక్టర్ అస్లాం ఆరిఫ్, చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ ఎంఆర్ఎల్ రాధ అన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్ సూర్యాబాగ్ పోలీస్ క్వార్టర్స్ పాప హోమ్ ప్రాంగణంలో పాపహోమ్ 24వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎ. సుమిత శంకర్ పాపహోమ్ సేవలను ప్రశంసించారు. పాపహోమ్ అధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు, కోశాధికారి ఆర్‌సీ జైన్, ఉపాధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, ఎం.వి.రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

గ్రూప్-2 స్టడీ మెటీరియల్ పంపిణీ

డాబాగార్డెన్స్: గ్రూప్ 2 స్టడీ మెటీరియల్‌ను గిరిజన యువతకు ఆదివాసీ గిరిజన సంఘం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు కిముడు చిన్నంనాయుడు అధ్యక్షత నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ హాజరయ్యారు. సైకాలజిస్టు డా.క్రాంతికార్ వ్యక్తిత్వ వికాసంపై ప్రసంగించారు.

భారత సమాజ పార్టీలో యువతకు ప్రాధాన్యం

సీతంపేట, జనవరి 26: దేశ అభివృద్ధికావాలంటే యువత రాజకీయాల్లో రావాలని భారత సమాజ పార్టీ పార్టీ జాతీయ అధ్యక్షుడు చింతాడ సూర్య పేర్కొన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పార్టీ మెనిఫేస్టోను విడుదల చేశారు. నాయకులు చెంగల చిన్నారావు, బేతాళ రాజరావు, రమణమ్మ, గౌరినాయుడు, రమేష్, పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, జనవరి 26 : విమ్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ ఇందిరానగర్ ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్‌త్రీ ఆపరేషన్ విభాగం ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.ఇందిరానగర్, రాజీవ్ నగర్, ఆదర్శనగర్, సుందరనగర్. రవీంద్రనగర్ ప్రాంతాలకు సరఫరా ఉండదన్నారు.

మహిళా అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే

విశాలాక్షినగర్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 8వ వార్డు గొల్లల ఎండాడలో శుక్రవారం ఆయన డ్వాక్రా సంఘాలకు నాలుగో విడత రుణమాఫీ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ మహిళల పక్షపాతి అని, వారి అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీ కనక మహాలక్ష్మి, వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, నాయకులు పోలి రెడ్డి, చెన్నా దాస్, ఉమామహేశ్వరరావు, రాంబాబు, మాదు రాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

తగరపువలస, జనవరి 26 : జీవీఎంసీ రెండో వార్డు జీరుపేట రామాలయంలో శుక్రవారం కళాసాహితి ఆధ్వర్యంలో చిన్నారులతో నృత్య ప్రదర్శన నిర్వహించారు. 20 మంది బాలికలు శాస్త్రీయ, కూచిపూడి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా కళాసాహితి అధ్యక్షుడు రాజేంద్రవర్మ మాట్లాడుతూ కళాకారుల్ని ప్రోత్సహించడానికి ప్రతి ప్రాంతంలోనూ ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో డి. అప్పలరెడ్డి, రేలంగి అప్పలనర్సయ్య, కోటయ్య, ఎ. కిషోర్, కె. సన్నీ, ప్రసాద్ పాల్గొన్నారు.

ఏడో వార్డులో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

మధురవాడ, జనవరి 26 : చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం ఏడో వార్డు పరిధిలోని చంద్రంపాలెంలో పార్టీ నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని, చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు కార్యదర్శి కానూరి అచ్చు తరావు, తదితరులు పాల్గొన్నారు.

మసీదు పనులకు శంకుస్థాపన

ఆరిలోవ, జనవరి 26 : జీవీఎంసీ 13 వార్డు ఆరిలోవ కాలనీ ఆఖరి బస్టాపు సమీపంలో ఉన్న మసీదు మొదటి అంతస్తు భవన నిర్మాణానికి వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ పనులకు రూ. 25 లక్షల మైనార్టీ నిధులు మంజూరు చేసినట్టు ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, నాయకులు ఫకీరు, కార్పొరేటర్ బర్కత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభంలో గ్రామసభ

పద్మనాభం, జనవరి 26 : పద్మనాభం పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ తాలాడ పాప అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీలో చేపట్టే అభివృద్ధి, ప్రణాళికపై ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పనుల గురించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్. అన్వేషి, నాయకులు టి. పద్దు, నర్సింహ నాయుడు, హంస మహేష్ పాల్గొన్నారు.

క్రాప్ రుణాలు రెన్యూవల్ చేసుకోండి

పద్మనాభం (రూరల్), జనవరి 26 : రైతులు క్రాప్ రుణాలను రెన్యూవల్ చేసుకుంటేనే రాయితీలు వర్తిస్తాయని పీఏసీఎస్ చైర్మన్ అముజూరి అప్పారావు అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పంట రుణాలు తీసుకున్న వారు వచ్చేనెల 15వ తేదీలోగా ఏడు శాతం వడ్డీతో పాటు భూమికి సంబంధించిన 1బీ, ఆధార్, ఫోన్ నెంబరు అందించాలని కోరారు.

యువతతోనే దేశాభివృద్ధి : వీసీ

విశాఖపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని వీసీ ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ఏయూలోని బాస్కెట్ బాల్ మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన మాట్లాడారు. సానుకూల దృక్పథంతో పని చేసే యువతరం దేశానికి అవసరమన్నారు. కార్యక్రమంలో ఏయూ అధికారులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **అయలాన్ :** మెలోడి, కిన్నెర, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్-3 (గాజువాక), తాతా (తగరపువలస)
- **కెప్టెన్ మిల్లర్ :** సంగం, వెంకటేశ్వర, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), కన్య-1 (గాజువాక), దుర్గ (మధురవాడ), సప్తగిరి (తగరపువలస), నటరాజ్ (పెందుర్తి)
- **నా సామిరంగ :** శ్రీకన్య, శ్రీలీలామహల్, మౌర్య కన్య-2 (గాజువాక)
- **హనుమాన్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, శారద, గోకుల్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ, సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి), మోహిని కాంప్లెక్స్ లక్ష్మీకాంత్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), రాములమ్మ (తగరపువలస)
- **గుంటూరు కారం :** జగదాంబ, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)
- **ఫైటర్ (హిందీ) :** రమాదేవి, కామేశ్వరి,

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 23,టమాటా 24, వంకాయలు (తెలుపు) 18, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 50, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 44, బీరకాయలు 48, ఆనపకాయలు 14, కాలీఫ్లవర్ 16, క్యాబేజ్ 16, క్యారెట్ 24, దొండకాయలు 24, బంగాళా దుంపలు 19, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 74, అల్లం (పాతది) 120, బరబటి 26, ముల్లంగి 18, నిమ్మకాయలు (కిలో) 68, గోరుచిక్కుడు 38, దోస కాయలు 34, వె ల్లుల్లి (పెద్దవి) 280, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 44 , ఆగాకర 84, పొటల్స్ 62, కీరదోస 24, కాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 56, చిలగడదుంపలు 26 , కంద 54, దేముడు చిక్కుడు 28, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 20, మామిడి అల్లం 60, బొప్పాయి 32, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	565
విజయనగరం	569
శ్రీకాకుళం	569

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	100
ఫారం ధర	120
విత్ స్కిన్	210
స్కిన్‌లెస్	220

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 3 లో..



కేంద్ర కారాగారంలో సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న జైలు సూపరింటెండెంట్ కిశోర్ కుమార్



భీమిలిలో పతాకావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న జడ్జీ రాము



సెవెన్త్ డే పాఠశాలలో పతాకావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

వాడవాడలా గణతంత్ర దినోత్సవం

భీమునిపట్నం, జనవరి 26 : తూర్పు, భీమిలి నియోజకవర్గాల్లోని అన్నిచోట్లా గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భీమిలి జోనల్ కార్యాలయంలో జడ్జీ బొడ్డేపల్లి రాము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అవతరణకు ఎందరో మహానుభావులు చేసిన కృషిని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, కార్యాలయం సూపరింటెండెంట్ ఎస్. శ్రీనివాసరావు, యూసీడీ ఏపీడీ సంతోష్, హెచ్ఎం సింహాచలం పాల్గొన్నారు. భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జానకి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎస్.భాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో సబ్ రిజిస్ట్రార్ తులసీదాసు, భీమిలి పోలీసు స్టేషన్‌లో సీఐ డి. రమేష్, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసులో సీడీపీఓ ఎం. శ్రీదేవి,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీ హరిప్రసాద్ జాతీయ పతాకాలను ఎగురవేసారు. ఆదర్శ హిందీ ప్రేమి మండలి ఆధ్వర్యంలోనూ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షుడు కృష్ణారావు, గంటా నూకరాజు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు అల్లిపిల్లి నరసింగరావు, తది తరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం (రూరల్) : దాకమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కె. సన్యాసినాయుడు, లక్ష్మీపురంలో గాడు పైడిరాజు, తాటితూరులో డి. శ్రీనివాసరావు, తాళ్లవలసలో కె. ప్రభాకరరరావు జాతీయ పతాకాలను ఎగరవేశారు. తగరపువలసలోని అంబేడ్కర్ స్కూల్లో జగన్నాథస్వామి, బంగ్లామెట్ట స్కూల్లో అప్పలరాజు పతాకావిష్కరణ చేశారు.



పద్మనాభం పీఎస్‌లో జాతీయ జెండాకు సీఐ సెల్యూట్



ఆనందపురంలో పతాకావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ రామారావు

కేంద్ర కారాగారంలో..

ఆరిలోవ : భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఉన్నతమైనది కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ఎస్.కిశోర్ కుమార్ అన్నారు. కేంద్ర కారాగారం పేరెడ్ గ్రౌండ్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ హక్కులతో పాటు బాధ్యతలు గుర్తెరిగి దేశాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైలు ఏడీఏసీపీ వెంకటేశ్వరరావు, డీఎస్పీలు రామచంద్రరావు, కమల్ పాల్గొన్నారు. విశాఖ వేలి స్కూల్లో ప్రిన్సిపాల్ ఈశ్వరీ ప్రభాకర్, విమ్స్ వైద్య శాలలో డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. చినగదిలి తహసీల్దార్ కార్యాలయానికి సమీపంలోని ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్‌లో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకట రమణ, జూపార్కులో క్యూరేటర్ నందనీ సలారియా, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమణయ్య, పెదగదిలి పాఠశాలలో 12 వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి పతాకావిష్కరణ చేశారు. అలాగే తోటగరువు హైస్కూల్లో హెచ్ఎం గరిమెల్ల దుర్గాభవానీ, శ్రీకృష్ణాపురంలోని అంబేడ్కర్ గురుకులంలో పాఠశాల ప్రిన్సిపాల్ రత్నవల్లి జెండాను ఆవిష్కరించారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి

ఎండాడ : జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలో ఉన్న వైసీపీ జిల్లా కార్యాలయంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, పలు విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, టీడీపీ అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి, బాబూరావు, చినగోపి, పాఠశాల హెచ్ఎం పాల్గొన్నారు. జనసేన భీమిలి నియోజకవర్గం కార్యాలయంలో వార్డు అధ్యక్షుడు శాఖరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గం సమన్వయకర్త పంచకర్ల సందీప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

జాతీయ జెండా రెపరెపలు

మధురవాడ : మధురవాడ పరిసరాల్లోని పలు సంస్థలు, పాఠశాలలు, కార్యాలయాల వద్ద గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మధురవాడ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదిత్యనగర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మధురవాడ ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వద్ద డీఈ పోలాకి శ్రీనివాసరావు జెండాను ఎగురవేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సాంఘిక సంక్షేమ వసతిగృహం వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఎంవీపీ కాలనీలో...

ఎంవీపీ కాలనీ : ఎంవీపీ కాలనీలోని సెవెన్త్ డే అడ్వెంటిస్ట్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. లెబన్స్ హిల్స్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో డైరెక్టర్ లక్ష్మీ సూర్యశ్రీ, వాసవానిపాలెం మత్స్యకార పాఠశాలలో ద్వారకానగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జి. బాలాజీ కృష్ణారావు, జీబీ కుమార్ జెండాను ఎగురవేశారు. ఏఎస్ రాజా మైదానంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో డాక్టర్ ఎస్పీ రవీంద్ర, సత్యసాయి విహార్‌లో భారత సైన్య బ్రిగేడియర్ సత్య పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల సేవలు మరువలేం

పెదవాల్తేరు : భారత రాజ్యాంగం నిర్మాణంలో మహనీయుల కృషి ఎనలేనిదని మాజీ ఎమ్మెల్సీ మాధవ్ అన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కేతినేని సురేంద్రమోహన్, ఎం. నగేంద్ర, విజయనంద్‌రెడ్డి, బుద్ద లక్ష్మీనారాయణ, కె. సుహాసిని, ఆనంద్ పాల్గొన్నారు. అలాగే సీషోర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీ షోర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీని వాసరావు, కార్యదర్శి జి.తిరుపతిరావు, సలహాదారులు రమణయ్య, తిమ్మారెడ్డి, వెంకటరావు, పాల్గొన్నారు.

ఆనందపురంలో...


ఆనందపురం : మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లోకవరపు రామారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లవరాజు,ఎంపీపీ మజ్జి శారాదా ప్రియాంక పతాకావిష్కరణ చేశారు. ఆనందపురం, పెద్దిపాలెం, వెల్లంకి, చందక, శొంఠ్యాం, గండిగుండం, రామవరం, మామిడిలోవ, గిడిజాల తదితర పంచాయతీల్లోనూ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అప్పన్న సేవలకు జ్ఞాపికలు

సింహాచలం : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని అప్పన్న సేవలకు ఈఓ శ్రీనివాసమూర్తి జ్ఞాపికలు అందజేసి, అభినందించారు. దేవస్థానం కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ప్రధానమైన వార్షికోత్సవాలతో పాటు భక్తులు రద్దీగా ఉండే రోజుల్లో సేవలందించిన సిబ్బందికి జ్ఞాపికలు అంజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే అడి వివరం సహకార పరపతి సంఘం పాలకమండలి అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి సొసైటీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగులు, సభ్యులు పాల్గొన్నారు.

మానవ హక్కుల సంఘం కార్యాలయంలో...

రామ్‌నగర్ : స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని పోలీస్ కంప్లైట్ అథారటీ చైర్మన్, జడ్జి వరప్రసాద్ అన్నారు. రామ్‌నగర్‌లోని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో మంత్రి శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



రుషికొండ తీరం వద్ద సముద్రంలో అత్యంత లోతులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న స్కూబా డైవర్

పద్మనాభంలో..

పద్మనాభం : తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వేణుగోపాల్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ప్రభాకరరరావు, పోలీసు స్టేషన్ వద్ద సీఐ శ్రీధర్, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సబ్ ఇంజనీరు రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పద్మనాభం, మద్ది, కృష్ణాపురం, రేవిడి, కోరాడ, బీఆర్ తాళ్లవలస తదితర గ్రామాల్లో ఆయా పంచాయతీ కార్యదర్శులు జెండాను ఎగురవేశారు.

కొమ్మాదిలో...

కొమ్మాది : ఎంతోమంది సమరయోధుల ప్రాణ త్యాగ ఫలమే స్వతంత్ర భారతావని అని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. 5వ వార్డులో కార్పొరేటర్ హేమలత, బక్కన్నపాలెంలో మాతృశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో పోతిన శివ పతాకావిష్కరణ చేశారు.



జెండా ఎగురవేస్తున్న జడ్జి వరప్రసాద్

పాలిథిన్ నిర్మూలనపై బైక్ ర్యాలీ

భీమునిపట్నం (రూరల్), జనవరి 26 : పాలిథిన్ కవర్లు నిషేధించాలని కోరుతూ చిప్పాడలో దివీస్ కంపెనీ నుంచి గుడివాడ గ్రామం వరకు యువకులు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని దివీస్ కంపెనీ జనరల్ మేనేజరు కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాలిథిన్ కవర్లు విడిచిపెట్టి గుడ్డ సంచులను వాడటం అలవాటు చేసుకోవాలన్నారు.

క్రీడాకారులకు బహుమతులు

ఎంవీపీ కాలనీ, జనవరి 26 : ఎంవీపీ కాలనీలోని రెండో సచివాలయం పరిధిలో జరిగిన ఆడుదాం ఆంధ్రాలోని విజేతలకు ఎంపీ సత్యనారాయణ శుక్రవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వార్డు ఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి పుక్కల ధనలక్ష్మి శంకర్, ఎల్లాజీ, గరికిన ధనలక్ష్మి, మజ్జి జ్యోతి, ఈశ్వరరావు, నూకరాజు, రమణమూర్తి పాల్గొన్నారు.

జగన్ ఓటమికి ప్రజలు సిద్ధం : ప్రణవ్

ఎంవీపీ కాలనీ, జనవరి 26 : జగన్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ పిలిస్తే వచ్చేందుకు ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. ఏం సాధించారని సిద్ధం అంటున్నారని ప్రశ్నించారు. యువతకు ఉపాధి లేకుండా చేసినందుకా?, ప్రత్యేక హోదా సాధించలేనందుకా? భూములు కొట్టేసినందుకా అని ప్రశ్నించారు.

గ్రావెల్ తవ్వకాలపై ఫిర్యాదు



భీమునిపట్నం (రూరల్), జనవరి 26 : తగరపువలస బైపాస్ రోడ్డులో ఉన్న వెంకటేశ్వర గుడి సమీపంలోని కొండతో పాటు ఆనందపురం మండలం జట్లమ్మ కొండపై జరుగుతున్న గ్రావెల్ అక్రమ తవ్వకాలపై ఆయా గ్రామస్తులు భీమిలి ఆర్డీఓకి శుక్రవారం ఫిర్యాదు చేశారు. కొండలను ఆనుకుని కాలనీలు నిర్మిస్తున్న నేపథ్యంలో కొంతమంది పెద్ద ఎత్తున గ్రావెల్ తరలిస్తున్నారు. యంత్రాలను తీసుకువచ్చి రాత్రి పూట యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నారు.

సీఎం సభకు తరలిరండి

పద్మనాభం (రూరల్), జనవరి 26 : భీమిలి మండలం సంగివలస వద్ద శనివారం జరిగే సీఎం జగన్ బహిరంగ సభను విజయవంతం చేయాలి భీమిలి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గిరిపాటి పెదఎర్రినాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన అనంతవరం, గొల్లలపాలెం, పెంట, కొవ్వాడ, గుందవరం గ్రామాల్లో పర్యటించారు.

భీమునిపట్నం : మంగమారిపేట తీరంలో వైసీపీ నాయకులు సిద్ధం పోస్టర్‌తో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంగివలసలో జరిగే సీఎం జగన్ సభకు భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండల రావు, నాయకులు దూడ అప్పారావు, మేరుగు చిన్నారావు, వాసుపల్లి నల్ల బాబు, మరుపల్లి చిన్నారావు, వాసుపల్లి పెద అమ్మోరు, గుడ్ల అప్పలకొండ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థి అనుమానాస్పద మృతి

కొమ్మాది, జనవరి 26 : పీఎంపాలెంలోని మారికవలసలో పదో తరగతి విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఐ వై. రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం..శ్రీకాకుళం జిల్లా ఇలిసిపురం ప్రాంతానికి చెందిన ప్రైవేటు వైద్యుడు రవికుమార్ కుమారుడు ఎన్. నిఖిల్ వినాయక్ (15) మారికవలసలోని ప్రైవేటు పాఠశాలలో వసతిగృహంలో ఉంటూ పదో తరగతి చదువుతున్నాడు. ఆరో తరగతి నుంచి అదే పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు.గత ఏడాది ఆగస్టు నెలలో పాఠశాలలో తోటి విద్యార్థులతో గొడవ జరిగిగాయపడడంతో కుటుంబ సభ్యులు అతన్ని ఇంటికి తీసుకువెళ్లి కొద్దిరోజుల తర్వాత తిరిగి పాఠశాలకు పంపించారు. కాగా ఈనెల 24న హాస్టల్ ఇన్‌చార్జి, రవికుమార్‌కు ఫోన్ చేసి నిఖిల్‌కు జ్వరంగా ఉందని ఆస్పత్రిలో చూపించాలని చెప్పడంతో అతనికి రూ. వెయ్యి ఫోన్‌పే చేశారు. శుక్రవారం ఉదయం జెండా వందనానికి రాకుండా టిఫిన్ చేసి రూమ్‌లో ఉన్నట్టు వార్డెన్ తెలిపారు. అయితే మధ్యాహ్నం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందినట్టు తోటి విద్యార్థులు గుర్తించి ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చా రు. విద్యార్థి జేబులో టెన్త్ ఫెయిల్ అవుతానన్న భయంతో ఆత్మహత్య చేసుకుంటున్నట్టు సూసైడ్ లెటర్ ఉంది. కాగా తమకుమారుడి మృతిపై అనుమానం ఉందని ఆ దిశగా దర్యాప్తు చేయాలని మృతుడి తల్లిదండ్రులు పోలీసులను కోరారు. ఈమేరకు పోలీసులు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేశారు.

'తూర్పు' స్థానాన్ని యాదవులకు కేటాయించాలి

ఎంవీపీ కాలనీ, జనవరి 26 : తూర్పు నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గానికి 75 వేల మంది ఓటర్లు ఉన్నారని, అన్ని రాజకీయ పార్టీలు ఈ స్థానాన్ని యాదవులకు కేటాయించాలని ఉత్తరాంధ్ర యాదవ సంఘాల ఐక్య వేదిక తీర్మానించింది. శుక్రవారం వారు ఉషోదయ కూడలి సమీపంలోని రామలక్ష్మి అపార్ట్‌మెంట్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తూర్పు స్థానాన్ని యాదవులకు కేటాయించకపోతే రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రాజకీయ పార్టీలన్నీ యాదవులను ఓటర్లుగానే చూస్తున్నారని, ఉత్తరాంధ్రలోని ప్రతి జిల్లా నుంచి రెండు సీట్లు తమకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇదే అసెంబ్లీ పరిధిలో ఇప్పుడున్న వైసీపీ సమన్వయకర్త ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు అసెంబ్లీ ఎన్నికల్లో యాదవ సామాజిక వర్గానికి చెందిన విజయనిర్మల కంటే 4 వేల ఓట్లు తక్కువ వచ్చాయని గుర్తుచేశారు. సమావేశంలో ఉత్తరాంధ్ర యాదవ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బమ్మిడి ఎల్లాజి, నాయకులు కోడిబోయిన బాబ్జి, ప్రసాదాల బాగ్యానంద్, ఒమ్మి చిన్నారావు, ఈగల సత్యం,బొట్టా గణేష్, సరవసిద్ధి వెంకటరమణ, అచ్చిబాబు, పాపారావు, శ్రీను, సురేష్, పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

'జనసేనకు కొణతాల సేవలు అవసరం'

పెదవాల్తేరు,జనవరి 26 : ఉత్తరాంధ్ర అభి వృద్ధికి, రాష్ట్ర భవిష్యత్తు కోసం సీనియర్ నాయకుడు కొణతాల రామకృష్ణ జనసేనలో చేరడం ఆనందకర మని కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన పెదవాల్తేరులోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న పార్టీ కార్యాలయం లో కొణతాలను కలిశారు. ఈ కార్యక్రమంలో జనసేన చోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జి రాజు, 22వ వార్డు అధ్యక్షుడు వెంకట ప్రసాద్, పోలారావు ఉన్నారు.





వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన వారికి నగరంలోని పోలీసు బేరెక్స్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ మల్లికార్జున చేతుల మీదుగా అవార్డులు అందించారు. ఆనందపురం ఎంపీడీఓ లవరాజు, మధురవాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సిర్ల ప్రశాంతి, బంగారు ఝాన్సీ, డీసీసీబీ మేనేజర్ రాజు, పద్మనాభం మండలం నుంచి ఆరుగురు ఉద్యోగులకు అవార్డులు లభించాయి. - విశాఖపట్నం

అప్పన్నకు సహస్రనామ తులసీ దళార్చన



సింహాచలం, జనవరి 25 : వరాహలక్ష్మీనృసింహస్వామికి సహస్రనామ తులసీ దళార్చన శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆర్జిత సేవల్లో భాగంగా వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన,పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం నృసింహ సహస్రనామావళి పఠిస్తూ ప్రతి నామానికి ఒక్కొక్క పవిత్ర తులసీ దళంతో పూజలు చేశారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం అదే వేదికపై స్వామివారి ఆర్జిత నిత్యకల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

29 నుంచి విద్యుత్ శాఖ ప్రజాభిప్రాయ సేకరణ

మధురవాడ, జనవరి 26 : ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2024-25 నుంచి 2028-29 ఆర్థిక సంవత్సరం వరకు ప్రతిపాదించిన వార్షిక బడ్జెట్‌పై ఈనెల 29 నుంచి 1వ తేదీ వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్టు జోన్-3 డీఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఈమేరకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ జరగుతుందన్నారు. సలహాలు, సూచనలు ఇచ్చేవారు ముందుగా తమ పేరును 9490606924 నంబరుకు కాల్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



కోరాడ రాజబాబు సమక్షంలో పార్టీలో చేరిన వారు

భీమునిపట్నం, జనవరి 26 : ఆనందపురం మండలం కణమాం పంచాయతీ ఎర్రవానిపాలెం, గోరింట గ్రామానికి చెందిన రెండు వందల వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు శుక్రవారం చిన్నబజారులో వున్న పార్టీ కార్యాలయంలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ ఆనందపురం మండల అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, నాయకులు మీసాల సత్యనారాయణ, గంగ్రెడ్డి రమేష్, బోని సత్యవరప్రసాద్, సియాద్రి పైడిరాజు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



కొమ్మాది, జనవరి 26 : మారికవలస దరి ఓజోన్ వేలి రహదారిలో ఓ యువకుడు విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పీఎంపాలెం సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం..ఆనందపురం మండలం బోయిపాలెం గ్రామానికి చెందిన పిల్లి రామారావు, సీతమ్మ దంపతుల కుమారుడు పిల్లి రాజేష్ (23) మధురవాడ జీవీఎంసీ యూజీడీ విభాగంలో నాలుగేళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గురువారం విధులకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుమారుడి ఆచూకీ కోసం తల్లిదండ్రులు పనిచేసే ప్రాంతంతో పాటు పలుచోట్ల వెతికారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మారికవలస ఓజోన్ వేలి రోడ్డులో మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు పరదేశిపాలెంలోని రాజేష్ అక్కకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆమెతో పాటు మృతుడి తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహం రాజేష్‌దిగా గుర్తించారు. తన కుమారుడు ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.